AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary




epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 26 | శనివారం 26, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి



- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు




మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు.

వార్త 2లో



## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

- ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
- పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

వార్త 2లో

## ఎలాంటి బాంబులకైనా భయపడేది లేదని వ్యాఖ్య

### పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన

దీపావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చుని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు. ఎం చేస్తారో చేసుకోండని చెప్పారు.



వార్త 2లో

## రాష్ట్రంలో ఉత్తమ క్రీడా విధానం

### అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

నవంబరు చివరి నాటికి ఉత్తమ క్రీడా విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవసరమైతే వివిధ దేశాల క్రీడా విధానాలను అధ్యయనం చేయాలన్నారు. క్రీడా విధానంపై సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జితేందర్‌రెడ్డి, శాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డితో సీఎం సమీక్షించారు. వీలైనంత త్వరగా క్రీడా వర్సిటీ బిల్లును సిద్ధం చేసి.. మరో పది రోజుల్లో గవర్నింగ్ బోర్డును నైల్ చేయాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు క్యాలెండర్ ఉండాలన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ముందుకు సాగాలని సిఎం అన్నారు.



## భద్రాచలం రాములోరిని దర్శించుకున్న గవర్నర్

### ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం

భద్రాచలం, అక్షిత ప్రతినిధి :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్‌కు



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు. గవర్నర్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామివారిని దర్శించుకున్నారు.

## జీవన్ రెడ్డి ఆవేదన అర్థమయ్యింది

### ఆయనకు అండగా నేనున్నాను: జగ్గారెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జీవన్‌రెడ్డి ఒంటరి కాదు.. సమయం వచ్చినప్పుడు జగ్గారెడ్డి అండగా ఉంటారని స్పష్టం చేశారు. జీవన్‌రెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌లోనే కొనసాగిందని, ఆయనకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదనతో కాంగ్రెస్ అగ్రనేతలకు లేఖలు రాయడం, మీడియాలో ఆవేదన వ్యక్తం చేయడంపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. నిన్న జీవన్‌రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత చాలా బాధ అనిపించిందని అన్నారు. ఏం జరుగుతుందో తనకు అర్థం కావడం లేదని, ఏం మాట్లాడాలో తెలియడం లేదని.. అందుకే ఏమీ మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా ఆయనకు ఈ ఆవేదన ఏంటి అని మనసుకు బాధ కలిగిందన్నారు. జీవన్ రెడ్డికి...ఈ మాత్రమైనా జగ్గారెడ్డి అండగా ఉన్నాడని చెప్పడానికే తన మనసులో మాటని మీడియా ద్వారా తెలియజేస్తున్నట్లు చెప్పారు.





## కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

వార్త 2లో

## ప్రజావాణికి మొత్తం 509 దరఖాస్తులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 509 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 35, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.



## పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్



- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

వివరాలు 2లో

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

## ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

## పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

# కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

## కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు

## ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి

## ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్టిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందని.. చాలా పరిశ్రమలు తరలిపోతున్నాయని తెలిపారు. ఇంకా ఛార్జీలు పెంచితే పరిశ్రమలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు బెంబేలెత్తేపోతాయని తెలిపారు. కుటీర, చిన్న, పెద్ద పరిశ్రమలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిస్కంలు చేసిన ప్రతిపాదనలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వందల కోట్లు భరించిందని.. ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని కేటీఆర్ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని తెలిపారు. 10 హెచ్ పీ వరకు సిరిసిల్ల నేతన్నలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. పదినెలలకే ఎందుకు ఛార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.

# ఎలాంటి బాంబులకైనా భయపడేది లేదని వ్యాఖ్య

## పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

దీపావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చుని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు. ఎం చేస్తారో చేసుకోండని చెప్పారు. ఈ చిట్టి నాయుడు ఏం చేస్తాడని, చిల్లర కేసు పెట్టి జైలుకి పంపిస్తారు కావచ్చు అంతే అన్నారు. నిజమైన బాంబులకే భయపడలేదు, గీ సుతిల్ బాంబులకు భయపడతానా అని చెప్పారు. జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌పై ఫైయ్యారు. ఆయనో రాజకీయ వ్యభిచారని విమర్శించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే ఒకరినొకరు చంపుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండి.. నీ బాంబులకు భయపడలేదు. కేసులకు భయపడేది లేదు. మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం.. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు.. ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం.

# మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి

## సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్



## మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్

## సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం

## బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్

## రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం

## మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళుతున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చుమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం.. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా.. మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఆవేదన చెందకండి.. మీకు అండగా బీజేపీ ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. మూసీప్రాజెక్ట్ అంతా రాబర్డ్ వాద్రా కోసమే అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు, ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారని అన్నారు. రాబర్ట్ వాధ్రా ఇటీవల హైదరాబాద్ వచ్చి గుడిని దర్శించారని అంటున్నారని, అసలు విషయం మూసీ ప్రాజెక్ట్ కోసమేనని అన్నారు. మొన్నటి వరకు హైడ్రా జరిగింది.. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని.. ఇప్పుడు విషం కక్కుతోందన్నారు. నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి ఇచ్చింది వారు కాదా. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు.. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు.. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్.. ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమను. అలా వెళ్తే ప్రజలు వాళ్ళను గంప కింద కుమ్ముతారనే భయం రేవంత్‌కు ఉంది. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు.. పునరుజ్జీవనం అని ఒకసారి అంటాడు.. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర





ఖర్చు అన్నాడు.. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు.. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు.. వారిది నోరా.. మోరా అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని.. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలంటూ సెటైర్ విసిరారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు 2 వేల కోట్లా అని నిలదీశారు.

# ఖమ్మం పటేల్ స్టేడియంలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రతిపాదన మానుకోవాలి

**-ఎస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ కళాశాల ను క్లష్టర్ యూనివర్సిటీ గా ప్రకటించాలి**

**-పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు డిమాండ్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఎస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం పొందిన సర్థార్ పటేల్ స్టేడియం చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ కట్టే ప్రతిపాదన విరమించుకోవాలని అదికారులు ప్రభుత్వం కు ఎస్ఆర్ అండ్ బిజీ యన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు డిమాండ్ చేశారు.శుక్రవారం ఈమేరకు తిరుమల రావు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.కళాశాల ప్రక్కన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం అంటే కళాశాల వాతావరణం ఔన్నత్యం ను పరోక్షంగా దెబ్బ తీయడమే నని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే 69 ఎకరాల కళాశాల భూమి 27 ఎకరాలకు కుంచించుకు పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్యస్ ప్రభుత్వం లోనే బైపాస్ రోడ్ వైపు కళాశాల బొటానికల్ గార్డెన్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలనే నిర్ణయం కు వ్యతిరేకంగా పూర్వ విద్యార్థుల నిరాహార దీక్ష, విద్యార్థుల ఆందోళన తో అప్పటి ప్రభుత్వం మంత్రి ప్రతిపాదన విరమించు కున్నారని, ప్రస్థుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడిస్తే అఖిల పక్షాలు విద్యార్థి సంఘాలు తో కలిసి ప్రతి ఘటిస్తామని ఆయన పేర్కొన్నారు.కొందరు స్వార్థపరులు అయిన నేతలు కుయుక్తులు లాభాలు పరోక్ష ఆక్రమణ కోసం షాపింగ్ కాంప్లెక్స్ కట్టి చారిత్రిక మైన కళాశాల ఔన్నత్యాన్ని దెబ్బతీస్తే సహించేదిలేదని ఆయన ఆప్రకటనలో పేర్కొన్నారు.షాపింగ్ కాంప్లెక్స్ ప్రతిపాదన మాని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం మేరకు వెంటనే ఎస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ను క్లష్టర్ యూనివర్సిటీ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఖాళీ చేయబడ్డ కూరగాయలు మార్కెట్ స్థలం తిరిగి కళాశాల పిజీ సెంటర్ కు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.పిజీ తరగతులకు ఒక్క తరగతి గది లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు విద్యను అబివృద్ధి చేసేదిశగా ఆలోచించాలి తప్ప వ్యాపారాన్నికాదని ఆయన ఎద్దేవా చేశారు.షాపింగ్ కాంప్లెక్స్ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు.ఎస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ కళాశాల భూమి ఔన్నత్యం కాపాడడానికి పూర్వ విద్యార్థి సంఘం నిరవదిక ఆందోళన కు వెనుకాడదని ఆయన ప్రకటించారు.కళాశాల చరిత్ర ఔన్నత్యాన్ని అబివృద్ధి కోసం జిల్లా ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అనుబంధ ఆహార కార్యక్రమం పై అవగాహన ఉండాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

, అనుబంధ ఆహార కార్యక్రమం పై సూపర్వైసెడ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం పై జిల్ల లోని పిహెచ్సి లకి సంబంధించిన మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ ఎల్ హెచ్ పీ, ఆర్ బి ఎస్ కే డాక్టర్స్, ఐసిడిఎస్ సిడిపిఓస్, సూపర్వైజర్స్ కి కలిపి జాయింట్ కోఆర్డినేషన్ సమావేశం లో డా వెంకటరమణ, డి డబ్ల్యువో రాజమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా లోప పోషణకు గురైనటువంటి 4631 మంది పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ మరియు అనుబంధ పోషక ఆహారాన్ని అందిస్తూ వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి కావలసినటువంటి సదుపాయాలను, లోటుపాట్ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిఎం,హెచ్,ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆహారంలో వైవిధ్యత లేకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల పిల్లలు లోప పోషణకు గురవుతున్నారని అట్టి లోపనపోషణకు గురి ఐన పిల్లలను గుర్తించి ఆ పిల్లలకు అవసరమైనటువంటి వైద్య చికిత్స అందించి, వారి జాబితాను తప్పనిసరిగా ఎం సి హెచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్లు కూడా పాల్గొని తగిన విధంగా స్క్రీనింగ్ చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిడిపిఓలు, డిప్యూటీ డిఎంహెచ్వో, మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ఐటీ కోఆర్డినేటర్ , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్..



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశాయిపేట కు చెందిన సొల రవి తండ్రి ఇటీవల మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.

## పెంట్యాల పుల్లయ్య అరెస్ట్కు మాజీ ఎంపీ నామ ఖండన



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆటలతో పిల్లల్లో ఆత్మ విశ్వాసం.. మంత్రి కొండా సరేఖ

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ లోని ఉర్సు గుట్టలో సిమ్ అండ్ సామ్స్' పార్టీ అండ్ ప్లే టౌన్" గేమింగ్ జోన్ ను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ గేమింగ్ జోన్ ను ప్రారంభించారు. , వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. గేమింగ్ జోన్ లోని ఆటల వివరాలను తెలుసుకున్నారు.ఆటల ద్వారా పిల్లల్లో గెలుపోటములను సమానంగా తీసుకునే పరిణతి కలుగుతుందని తెలిపారు. పిల్లలతో బాటు వచ్చే వారి తల్లిదండ్రులకు సమయం వృధా కాకుండా శారీరక వ్యాయమానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం వల్ల ఈ గేమింగ్ జోన్ కు ఆదరణ పెరుగుతుందని మంత్రి అన్నారు.



## జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ 75 సంవత్సరాలుగా దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) గత 75 సంవత్సరాలుగా మన దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది. జెఐహెచ్ పేదలు నిరుపేదలకు సహాయం చేయడం విధవరాలుకు ఆర్థిక సహాయం అందించడం అనాథలు మరియు నిరుపేద పిల్లలకు విద్యా సహాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ స్థానిక కార్యాలయంలో పత్రిక సమావేశంలో అన్నారు . తెలంగాణలో జెఐహెచ్ క్లినిక్లు మరియు మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను నడుపుతోంది, అక్కడ నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తోంది. అదనంగా పేద విద్యార్థులకు సాంకేతిక విద్యా సహాయం మరియు ఉచిత కంప్యూటర్ విద్యను అందించేందుకు వివిధ ప్రాంతాలలో కంప్యూటర్ కేంద్రాలను నడుపుతోంది. ఈ సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా జెఐహెచ్ సమాజంలో సత్యం ధర్మం శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక దుష్ప్రవర్తనలను నిర్మూలించడానికి కట్టుబడి ఉంది. జెఐహెచ్ తరచుగా మానవాళిని సరైన మార్గం వైపు నడిపించేందుకు కృషి చేస్తోంది మరియు ప్రత్యేకంగా అణగారిన మరియు వెనుకబడిన సమాజాల కోసం సామాజిక సమానత్వం సాధించడానికి కృషి చేస్తోంది. తెలంగాణ ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెరుగైన పరిపాలన మరియు విధానాలను ఆశించి ఎన్నుకున్నారు. మైనారిటీలు ప్రత్యేకించి ఈ ప్రభుత్వం వారికి మాత్రమే కాకుండా ఎస్సీ మరియు ఎస్టీ కులాల పట్ల కూడా న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు. అయితే, ప్రభుత్వ సంస్థల్లో ముస్లిం ప్రతినిధులు తక్కువగా ఉండటం చట్టం మరియు శాంతి భద్రత దెబ్బతినటం మరియు నిరుద్యోగం పెరుగుతున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి. ఖమ్మం జిల్లాలో జరిగిన వరదలో ఆస్తులు మరియు ప్రాణాలు నష్టపోయాయి. జెఐహెచ్ నాయకత్వం మరియు కార్యకర్తలు ఖమ్మం ప్రాంతంలో తక్షణమే స్పందించి, వరద మరియు భారీ వర్షాల వల్ల ప్రభావితమైన నివాసితులకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి సంస్థ ఇటీవల జలాశయాల చుట్టూ అనధికారిక నిర్మాణాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన కూల్చివేతలు ప్రజల్లో ఆందోళన మరియు కోపాన్ని కలిగించాయి. పత్రిక సమావేశంలో జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ హైదరాబాద్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ముబషిర్ అహ్మద్ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా పాల్గొన్నారు.



## భూ కబ్జాకు పాల్పడలే

**కావాలనే నిందలు**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు**

**మాలి కాంతారెడ్డి**

**వేములపల్లి, అక్షిత న్యూస్:**

మా కుటుంబంపై ఈర్ష ద్వేషంతో కొంతమంది ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన భూమిని కబ్జా చేశారంటూ ఆరోపణలు చేయడంలో నిజం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కావాలనే కొంతమంది వ్యక్తులు నేను ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించానని ఆరోపణలు చేస్తూనన్నురాజకీయంగా, వ్యక్తిగతంగా దెబ్బతీయాలని ఆడిస్తున్న నాటకంలో భాగమన్నారు. ఈ భూమిని హక్కుదారులైనకాంతమ్మ, మాలి జగన్ రెడ్డి,యాదగిరి రెడ్డి, పాండురంగారెడ్డి,శేఖర్ రెడ్డిలకు సర్వే నెం 84 లో ఉన్నటువంటి 2ఎకరాల23గుంటలు భూమిని కొనుగోలుచేయటం జరిగిందన్నారు.నేను కొనుగోలు చేసిన భూమి కంటే ఒక్క సెంటు భూమి ఎక్కువ వాడుకున్న నాపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని దానికి నేను కట్టుబడి ఉంటానన్నారు.భూమి కొనుగోలు చేసే సమయంలో నాకు స్థలాన్ని అమ్మిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలకు 2 గుంటల స్థలాన్ని దానం చేశారని అది కాకుండా నేను కొనుగోలు చేసిన దానిలో మిగులు స్థలం ఉన్నదని ప్రజలను కొంతమంది తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దీనిపై గతంలోనే స్థానిక పెద్ద మనుషులు రెవిన్యూ అధికారుల సమక్షంలో సర్వే చేసి హద్దులు పెట్టినప్పటికీ ఇలాంటి నిందలు వేయడం సరికాదన్నారు.కొంతమంది వ్యక్తులు నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక నిరాధారణ ఆరోపణలు చేస్తూ నన్ను బలి పశువును చేయాలనీ చూస్తున్నారని నేను తప్పు చేసి ఉంటే రాజకీయంగా,వ్యక్తిగతంగా, ఏ శిక్షనైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.



## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ**

**ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా**

**: ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**

:తెలంగాణ రాష్ట్రంలో గత 6 యేండ్లు నుండి విడుదల కానీ బకాయిలు ఉన్న 8,243 కోట్లు రూపాయల పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని శుక్రవారం నాడు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. విలేకరులతో డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ధర్నాకి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన తెచ్చామని, చేస్తున్నమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత 6 యేండ్లు బకాయిలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయలేదు, కాంగ్రెస్ నాడు ఫీజులు కోసం అసెంబ్లీలో ధర్నా చేసిందని,నేడు అదే కాంగ్రెస్ ఫీజులు విడుదల చేయమంటే పోలీసులతో అణిచివేత చర్యలకి దిగుతుంది అన్నారు. రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వం చోరవ తీసుకుని ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ , శ్రీకాంత్, లక్ష్మణ్ ,రాకేష్ శివ ,సందీప్,.తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు ..వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్, అక్షిత బ్యూరో**

ప్రజల భద్రత నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులకు పోలీస్ తుపాకుల పనితీరు ను వివరించారు. ఈ ఓపెన్ హౌస్ కు తరలి వచ్చిన కాలేజీ యువత ప్రధానంగా పోలీస్ జాగిలాలతో అధిక సమయం గడపడం కొస మెరుపుగా నిలిచింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం డీసీపీ సలీమా, రవీందర్, అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ లు అనంతయ్య, సురేంద్ర,దేవేందర్ రెడ్డి, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్,, సతీష్, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్ తో పాటు ఆర్. ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాది..!.

**ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తననేదని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ టౌన్, జనగామ, బచ్చన్నపేట, నర్మేట్ట, తరిగొప్పుల మండలాలకు చెందిన 70మంది లబ్ధిదారులకు 22,48,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్ లో ఉచిత వైద్యం కొనసాగుతుందని, నిత్యం నియోజకవర్గానికి చెందిన 350 మంది రోగులు వస్తున్నారని వారి కోసం దవాఖాన ఆవరణలో ప్రత్యేక హాల్ నిర్మించినట్లు తెలిపారు..పార్టీలకతీతంగా దవాఖానలో వైద్య సేవలు కొనసాగుతాయనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# జమిలి ఎన్నికలు- అసంబద్ధ వాదనలు- అతకని సమర్థనలు!




జమిలి ఎన్నికల గురించి తన ఎజెండాను అమలు జరిపేందుకు బిజెపి పూనుకుంది. ఆ విధానాన్ని వ్యతిరేకించే పార్టీలు తమ వైఖరిని మరోసారి స్పష్టం చేశాయి. గోడ మీది పిల్లులు ఎటు వాటంగా ఉంటే అటు దూకాలని చూస్తున్నాయి!'జమిలి ఎన్నికల ప్రతిపాదనలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది? కేంద్ర ప్రభుత్వం ముందుగానే ఒక నిర్ణయం తీసుకొని దాన్ని ఎలా అమలు జరపాలో సూచించండి అంటూ ఒక కమిటీని వేసింది. రోగి కోరుకున్నదే వైద్యుడు ఇచ్చాడన్నట్లు చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు, పార్టీలతో చర్చించి ఒక బిల్లును పెట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇదేమి ప్రజాస్వామ్యం? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ 2023 సెప్టెంబరు రెండున తీసుకున్న నిర్ణయం ప్రకారం మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని వేశారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకుగాను ఆ సమస్యను పరిశీలించి సిఫార్సులు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని వేసినట్లు న్యాయశాఖ తీర్మానంలో ఉంది. దాని అర్ధం ఏమిటి? ముందే తీసుకున్న నిర్ణయాన్ని ఎలా అమలు జరపాలో చెప్పమని కోరటమే కదా?2014 నుంచి కేంద్రంలో నిరాటంకంగా పాలన కొనసాగుతున్నది. ఒకే ప్రభుత్వం ఉంది. అది ప్రకటించిన మేకిన్ ఇండియా, మేక్ ఇండియా విధానాలు ఎందుకు విఫలమైనట్లు? మన ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఎందుకు జరుగుతున్నట్లు? దీనికోసం సిద్ధాంత గ్రంథాలు రాయనక్కర లేదు. బిజెపి వారే చెబుతున్నట్లు రెండిరజన్ల పాలిత రాష్ట్రాలే ఎక్కువ. అక్కడ గానీ, ఇతర పార్టీల రాష్ట్రాలలో గానీ పదేళ్లలో ఎక్కడైనా మధ్యంతర ఎన్నికలు వచ్చి ఆటంకం కలిగిందా అంటే లేదు. అభివృద్ధి చెందిన దేశాల చరిత్రను చూసినపుడు అనేక అంశాలతో పాటు పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి)కి భారీ మొత్తాలలో ఖర్చు చేయటం తెలిసిందే. మోడీ పాలనలో ఆవు పేడ, మూత్రంపై పరిశోధనల పట్ల చూపిన శ్రద్ధ మరొకదాని మీద లేదు. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ ప్రధాన సలహాదారు అజరు కుమార్ సూద్ చెప్పిందేమిటి? 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "2047లో మనం ఎక్కడ ఉండాలని మీరు నన్ను అడిగితే సైన్సుకు సంబంధించి సర్వత్రా వినియోగిస్తున్న సూచికల ప్రకారం మనం ఎగువన మూడు లేదా ఐదవ స్థానంలో ఉండాలి. నిజానికి మనం మూడవ స్థానంలో ఉండాలి. ఒక దేశ శాస్త్రీయ ప్రతిష్టను కొలిచేందుకు అన్ని చోట్లా వినియోగించే సూచికలను చూసినపుడు మనం చాలా వెనుకబడి ఉన్నాం. ప్రపంచ సగటు కంటే తక్కువ" అన్నారు. ఈ సూచికలను మెరుగు పరచాలంటే ఆర్ అండ్ డి మీద పెట్టే మొత్తం ఖర్చు పెరగాలి. పరిశోధనలు, శాస్త్రీయ అంశాలలో మహిళలు, పేటెంట్ల వంటివి పెరగాలని కూడా చెప్పారు. అనేక చర్చల తరువాత%శొ%వచ్చే ఐదేళ్ల కాలంలో 600 కోట్ల డాలర్లు ఖర్చు చేస్తామని, అందుకోసం జాతీయ పరిశోధనా ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023లో ప్రకటించారు. అనేక మంది నిజమే కదా అని సంతోషించారు. ఆ తర్వాత పాఠ్య పుస్తకాల నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని, కొన్ని శాస్త్రీయ అంశాలను తొలగించారు. ఇదేదో అమాయకంగా చేశారని అనుకుంటే పొరపాటు. కరోనా నిరోధానికి గిన్నెలు మోగించాలని, కొవ్వొత్తులు వెలిగించాలని, గంగలో మునగాలని చెప్పిన పెద్దలకు ఇన్నేళ్ల తరువాతైనా జ్ఞానోదయం అయిందని చాలా మంది సరిపెట్టుకున్నారు. ఆదిలోనే హంసపాదు అన్నట్లు 2023-24 బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం ఎంతో తెలుసా? ఏటా సగటున 120 కోట్ల డాలర్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 3.09 కోట్ల డాలర్లు మాత్రమే. దశాబ్దాల తరబడి విధానాలను రూపొందించ లేకపోవటమే కాదు, దానికి తగిన కేటాయింపులూ లేవు. 1990 దశకంలో జిడిపిలో 0.8 శాతం ఉండగా 2023 నాటికి 0.65 శాతానికి తగ్గాయి. కబుర్లు మాత్రం రెండు శాతం ఉండాలని చెబుతారు. మన పాలకులు మాత్రం 2047 నాటికి వికసిత భారత్‌కు జమిలి ఎన్నికలే జిందా తిలిస్మాత్ అంటే జనం చెవుల్లో కమలం పూలు పెట్టటం తప్ప మరొకటి కాదు. 1952 నుంచి 1967 వరకు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగాయి. అప్పుడేమీ దేశం గంతులు వేస్తూ అభివృద్ధి చెందిన దాఖలాలేమీ లేవు. విదేశీ చెల్లింపుల సంక్షోభం, రూపాయి విలువ తగ్గింపు, ఐఎంఎఫ్ రుణం, ధరల పెరుగుదల తొమ్మిది రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి, కాంగ్రెస్‌లో చీలికతో 1971లో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు, రాష్ట్ర ప్రభుత్వాల పతనం వంటి పరిణామాలన్నీ జరిగాయి. జస్టిస్ బి.పి.జీవన్ రెడ్డి నాయకత్వంలోని లా కమిషన్ 1999-2000లో ఖర్చు తగ్గింపు, పాలన మెరుగుదలకు జమిలి ఎన్నికల గురించి పరిశీలించాలని చెప్పింది తప్ప అభివృద్ధికి ముడిపెట్టలేదు. ఇంత పెద్ద దేశానికి ఓటర్లకు, ఓట్ల పెట్టెలకు రక్షణ లేని ఈ దేశంలో ఎన్నికల సమయంలో భద్రతా సిబ్బంది నియామకం, ఎన్నికల సిబ్బందికి అయ్యే ఖర్చు పెద్ద సమస్య కాదు. దాన్నే భూతద్దంలో చూపి ఆ కారణంగానే దేశం వృద్ధి చెందటం లేదంటున్నారు. నియంతలు పాలించిన అనేక దేశాల్లో దశాబ్దాల తరబడి ఒకే పాలన సాగింది. ఎలాంటి ఇబ్బందులు లేవు. అయినా అవేవీ వృద్ధి చెందలేదు.

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం



**అడవిదేవలపల్లి,అక్షిత ప్రతినిధి:-**

గ్రామ మంచినీటి సహాయకులకు త్రాగునీటి యొక్క ప్రాముఖ్యత కలుషిత నీరు త్రాగుటవలన మనకు సంభవించే ఆరోగ్య సమస్యల మీద శిక్షణ ఇవ్వటం జరిగింది. అదే విధంగా త్రాగునీరు కలుషితం కాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు,క్లోరినేషన్ చేసే విధానము గురించి త్రాగునీటిని నాణ్యత పరీక్షల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ ఎం.వెంకటరెడ్డి,మిషన్ భగీరథ డిఈఈ ఎండి.మొజాయుద్దీన్ అన్వర్,మండల ఏఈ వి.చిన్ని నాయక్,వై.ఏఈఈ సుస్మిత,ఏఈఈ ఎస్. సింధు,ఏఈఈ ఆర్.దినేశ్ కుమార్,నీటి నాణ్యత పరీక్ష కేంద్ర సిబ్బంది జి.క్రాంతి కుమార్,జి మధు,వై శ్రీనివాస్,మిషన్ భగీరథ హెల్పర్స్ గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ఈ సందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు మందుల సామెల్ కృతజ్ఞతలు తెలిపారు.



# నీ అంతు చూస్తా వార్త రాస్తావా

**దుండిగల్‌లో కల్లు కాంపౌండ్‌పై వార్తలు రాసిన జర్నలిస్టుకు బెదిరింపులు**

**కుత్బుల్లాపూర్ మన తెలంగాణ ఇన్చార్జికి ఫోన్ చేసి బూత్ పురాణం చేసినందుకు కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు**

**మున్సిపాలిటీ స్థలంలో కల్లు కాంపౌండ్ ఏర్పాటుపై వార్త రాస్తే విలేఖరికి బెదిరింపులు..**

**మేడ్చల్ డిసిపిని కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులు..**

**విలేకరి ఫిర్యాదు మేరకు కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు...**

**దుండిగల్ పోలీసులు..**

**కల్లు కాంపౌండ్ స్థలంలో మున్సిపల్ బోర్డు నాటిన మున్సిపల్ అధికారులు..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



మాపై వార్త రాస్తావా...నీ అంతు చూస్తా... తమాషాగా ఉందా... నా గురించి మీకు తెల్వదు... నువ్వు వస్తావా... నన్ను రమ్మ%శీ%టవా... అంటూ పరుష పదజాలంతో ఓ జర్నలిస్టును దుర్భాషలాడిన సంఘటన చోటు చేసుకుంది.మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేసి కల్లు కాంపౌండ్ దర్జాగా చేపడుతూ కాసులు దండుకుంటున్న తీరును ఎండగట్టిన జర్నలిస్ట్ ను బెదిరించిన తీరు. వివరాల్లోకి వెళితే... దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ విలేజి స్థలంలో కల్లు కాంపౌండ్ ఏర్పాటుపై వార్తలు రాస్తే జర్నలిస్టును బెదిరించిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్లో మున్సిపాలిటీ స్థలంలో వ్యాపారస్తులు కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్నారు. అంటూ ఈ నెల 22వ తేదీన...మన తెలంగాణలో దుండిగల్ మున్సిపాలిటీలో ఘరానా దోపిడీ..అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు కల్లు కాంపౌండ్ వద్ద మున్సిపల్ స్థలం అంటూ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు కల్లు కాంపౌండ్ పై చర్యలకు సిద్ధమయ్యారు. ఈ సమాచారం అందు కున్న కల్లు కాంపౌండ్ నిర్వాహకులు దుండిగల్ వా స్తవ్యులు లద్దిపీర్ల బిక్షపతి గౌడ్, ఆయన సోదరుడు లధిపీర్ల నర్సింగ్ రావు గౌడ్ లు వార్త రాసినందుకు వర్కింగ్ జర్నలిస్ట్ కు బుధవారం ఫోన్ చేశారు. కల్లు కాంపౌండ్ పై వార్త ఎందుకు రాశావు అంటూ ఫోన్లో దౌర్జన్యం ప్రదర్శిస్తూ మేం చూపించినవి కూడా రాస్తావా?? ఇక్కడికి రా ! దమ్ముంటే వచ్చి మేం చెప్పినవి కూడా రాయి, చాలా కబ్జాలు జరుగు తున్నాయి... రా రా అంటూ బూతు పురాణం మొదలుపెట్టారు. నువ్వు ఇక్కడికి వస్తావా ! లేక మమ్మల్ని రమ్మంటావా!! అంటూ మన తెలంగాణ విలేకరిని చెడు పదుజాలంతో దూషిస్తూ, నీ అంతు చూస్తాం అంటూ కల్లు కాంపౌండ్ నిర్వాహకులు రెచ్చి పోయారు. ఈ ఘటనపై కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ సంఘం స్పందించి సమాజ శ్రేయస్సుకు కోసం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు వార్తలు రాస్తే జర్నలిస్టును ఇలా అదిరించి... బెదిరించడంపై మండిపడ్డారు. జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి జర్నలిస్టులపై బెదిరింపులను అరికట్టాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సోదరులు డిసిపి కోటిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన డిసిపి కోటిరెడ్డి జర్నలిస్టును బెదిరించిన ఆడియోనను విని వెంటనే స్పందించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ డివిజన్ ఏసిపి, దుండిగల్ సీఐ సతీష్ లను ఆదేశించారు. బాధిత జర్నలిస్ట్ కే రాజు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన దుండిగల్ పోలీసులు బెదిరింపులకు పాల్పడిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులు ఎల్ బిక్షపతి గౌడ్, ఎల్ నర్సింగరావు గౌడ్ లపై క్రైమ్ నెంబర్ 879/2024 పై బి.ఎన్.ఎస్ ఆక్ట్ ప్రకారం సెక్షన్ 351 (2) 352 ల కింద కేసు నమోదు చేసినట్లు దుండిగల్ సీఐ సతీష్ తెలిపారు. సమాజంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని చట్టం తన పని తన చేసుకుపోతుందని సిఐ వెల్లడించారు.





## బీరప్ప ఆలయ నిర్మాణానికి సూర్న శ్రీశైలం విరాళం



**చేర్యాల అక్టోబర్ 25 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని తాడూరు గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప- కామరాతి ఆలయం నిర్మాణం జరుగుతున్నందున, తాడూరు కురుమ సంఘం అభ్యర్థన మేరకు, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు సూర్న శ్రీశైలం ఆలయ నిర్మాణానికి శుక్రవారం 31 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కురుమ సంఘం నాయకులు శ్రీశైలం ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి వెంకటేశ్వర్లు పరామర్శ ..రూ. 5 వేలు ఆర్థిక సహాయం



**వేములపల్లి, అక్షితన్యూస్:**

వేములపల్లిమండలంఅమనగల్లుగ్రామానికి చెందిన ఏర్కచర్ల సుగుణమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లుకుటుంబ సభ్యులను చరవాణి లో పరామర్శించారు.అనంతరం ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహానికి నివాళులర్పించి తాళ్ల వెంకటేశ్వర్లు అందించిన రూ 5,000నగదు ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబసభ్యులకుఅందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 156 పరుగులకే భారత్ ఆలౌట్!

**బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన**

టీమిండియా ఆటతీరు మారలేదు. న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన.. పూణే టెస్టులోనూ పేలవ ఆట తీరును ప్రదర్శించింది. పూణే తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్.. భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఏడు వికెట్లతో చెలరేగి.. ఇండియన్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బకొట్టాడు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## సుందర్ కంటే కుల్దీపే బెటర్

అక్షిత ప్రతినిధి :

న్యూజిల్యాండ్‌తో టీమిండియా ఆడిన రెండో టెస్ట్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సెలెక్షన్ అదుర్స్ అనిపించాడు వాషింగ్టన్ సుందర్. న్యూజిల్యాండ్ లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉన్నారని అందుకే సుందర్‌ని తీసుకున్నామని గంభీర్ అన్నాడు. దీనిపై మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ స్పందిస్తూ.. అన్ని అబద్ధాలెందుకు. లోవర్ ఆర్డర్‌కి భయపడి సుందర్‌ని తీసుకున్నామని చెప్పచ్చుగా అని ఎగతాళి చేసాడు. ఇలా తనపై ఎందరు ఎన్ని కామెంట్స్ చేసినా చప్పట్లు కొట్టే విధంగా సుందర్ తన ప్రదర్శనతో అందరి నోళ్లు మూయించాడు. దీనిపై మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా స్పందిస్తూ.. సుందర్ బాగానే ఆడాడు.. అయినా కూడా సుందర్ కంటే కుల్దీప్ యాదవే బెటర్ అనడం వివాదాస్పదంగా మారింది. కుల్దీప్ ఉండి ఉంటే తన విభిన్నమైన బౌలింగ్ స్టైల్‌తో టీమిండియాకు మరింత మంచి గెలుపును అందించేవాడని అన్నాడు.



## పుణె టెస్టులో పొంచివున్న 7 ఏళ్ల నాటి ప్రమాదం

అక్షిత ప్రతినిధి :

స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవడం, రెండో మ్యాచ్‌లో కూడా పరిస్థితి బాగోలేకపోవడం చాలా అరుదుగా జరుగుతుంది. గత కొన్నేళ్లుగా తొలి టెస్టులో ఓడిపోయినా.. తర్వాతి మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా పునరాగమనం చేసింది. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పరిస్థితి కాస్త భిన్నంగా కనిపిస్తోంది. బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్టులో ఘోర పరాజయం పాలైన టీమ్‌ఇండియాకు సిరీస్‌ను కాపాడుకోవడం సవాల్‌గా మారడంతో పుణె టెస్టు ప్రారంభమైన తీరు శుభసూచకాలను ఇవ్వడం లేదు. ఈ గడ్డపైనే ఏడేళ్ల క్రితం జరిగిన టెస్టు మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓటమిని చవిచూసిన సంగతి తెలిసిందే.ముందుగా భారత్–న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్ తొలి రోజు గురించి మాట్లాడుకుందాం. అక్టోబర్ 24 గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో మొదటి రోజు న్యూజిలాండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. కివీ జట్టుకు శుభారంభం లభించడంతో పాటు డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, విల్ యంగ్ కలిసి జట్టును 200 పరుగులకు చేరువ చేశారు. ఈ సమయంలో రచిన్ రవీంద్ర వికెట్ పడడంతో.. కివీస్ ఆలౌట్ దిశగా వెళ్లింది. దీంతో కివీస్ 259 పరుగులకే పరిమితమైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా ఖాతా తెరవకుండానే కెప్టెన్ రోహిత్ శర్మ ఔట్ కావడంతో ఆట ముగిసే సమయానికి 1 వికెట్ కోల్పోయి 16 పరుగులు చేసింది.ఇప్పుడు టీమ్ ఇండియాకు పొంచి ఉన్న ప్రమాదం గురించి మాట్లాడుకుందాం.. నిజానికి పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో 7 ఏళ్ల క్రితం 2017లో తొలి మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగింది. ఆ మ్యాచ్‌లోనూ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలిరోజు 9 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. న్యూజిలాండ్ స్కోరు కంటే కేవలం 1 పరుగు ఎక్కువతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 260 పరుగులకే కుప్పకూలింది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 105 పరుగులకే కుప్పకూలింది. యాదృచ్ఛికంగా ఆ ఇన్నింగ్స్‌లో కూడా టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ఖాతా తెరవలేకపోయాడు. అంటే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల తొలి ఇన్నింగ్స్‌ల స్కోర్లు దాదాపు సమానంగా ఉండగా, రెండు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా కెప్టెన్ తొలి ఇన్నింగ్స్‌లో 0 పరుగులకే ఔటయ్యాడు. ఇప్పటి వరకు అంతా ఒకేలా



ఉండగా, ఇప్పుడు టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో ఎన్ని పరుగులు చేస్తుందనే దానిపైనే దృష్టి ఉంది. ఇక భారత్–ఆస్ట్రేలియా మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 333 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియా సాధించిన ఈ విజయంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ స్టీవ్ ఒకీఫ్ బిగ్గెస్ట్ హీరోగా అవతరించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 6-6 వికెట్లు తీశాడు. ఇప్పుడు మనం న్యూజిలాండ్ గురించి మాట్లాడినట్లయితే, ఈ జట్టులో మిచెల్ సాంట్నర్, అజాజ్ పటేల్ రూపంలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు కూడా ఉన్నారు. వీరిద్దరూ తొలిరోజు చివరిలో శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లను ఇబ్బంది పెట్టారు. దీన్ని బట్టి తొలిరోజు సంకేతాలు టీమ్ ఇండియాకు మేలు చేయవని స్పష్టమవుతోంది. ఇప్పుడు టీమిండియా బ్యాట్స్‌మెన్‌ల ప్రదర్శన 7 ఏళ్ల టెస్టులానే ఉంటే.. ఈ మ్యాచ్‌లో కూడా న్యూజిలాండ్ గెలుస్తుంది. గత 12 ఏళ్లలో జరగనిది జరగనుంది. సుమారు 12 సంవత్సరాల తర్వాత, ఒక జట్టు భారత్‌కు వచ్చి 2012లో చివరిసారిగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను గెలుచుకోవడంలో విజయం సాధించింది. అంటే, ఇప్పుడు తొలి ఇన్నింగ్స్‌లోనే భారీ స్కోరు సాధించాల్సిన పెద్ద బాధ్యత టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్‌పై ఉంది. ఎందుకంటే ఈ పిచ్ మొదటి రోజు నుంచి మలుపు తిరుగుతోంది. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటింగ్ చేయాల్సి ఉంది. నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. కాబట్టి, భారత్ తతన తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేస్తేనే ఓటమి నుంచి తప్పించుకోవచ్చు.



## గోల్డ్ ఈటీఎఫ్‌లు భళా..

### మదుపరులకు సిరులు కురిపిస్తున్న పెట్టుబడులు

### ఏడాదిలో 32 శాతానికిపైగా రాబడులు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్) పెట్టుబడిదారులకు సిరులు కురిపిస్తున్నాయి. మదుపరులకు తమ ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోల్లో వైవిధ్యానికి బాగా కలిసొస్తున్న ఈ గోల్డ్–సిల్వర్ ఈటీఎఫ్‌లు.. అందుకు తగ్గట్టుగానే ఆకర్షణీయ రాబడులను పంచి పెడుతున్నాయి మరి. దీంతో దేశీయంగా ఇప్పుడు ఎక్కువమంది ఇన్వెస్టర్లు వీటిల్లోనే పెద్ద ఎత్తున మదుపునకు దిగుతున్నారు. మార్కెట్‌లో ఒడిదొడుకులు, ఆర్థిక అస్థిరతల మధ్య ఇన్వెస్టర్లకు సురక్షితమైన పెట్టుబడి సాధనంగా గోల్డ్–సిల్వర్ ఈటీఎఫ్‌లే కనిపిస్తున్నాయి. పారిశ్రామిక రంగాల నుంచైతే సిల్వర్ ఈటీఎఫ్‌లకు భారీగా ఆదరణ లభిస్తున్నది.

### గోల్డ్ ఈటీఎఫ్‌లు అంటే?

గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ అనేది ఓ కమోడిటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్. ఇది బంగారంపై పెట్టుబడులు పెడుతుంది. వ్యక్తిగత స్టాక్స్ తరహాలోనే వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)ల్లో ఇవి ట్రేడ్ అవుతాయి. డీమెటీరియలైజ్డ్ (డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్), పేపర్ రూపంలో ఇక్కడ భౌతిక బంగారం ఉంటుంది. బంగారానికి బదులుగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు అవి ట్రేడ్ అయినప్పుడు నగదు రూపంలో వారి ఖాతాల్లో యూనిట్ల (యూనిట్ అంటే ఒక గ్రాము)కు సమానంగా జమవుతుంటాయి. ఇక దేశీయ మార్కెట్‌లో భౌతిక బంగారం ధరలకు అనుసంధానమై వీటి విలువ ఉంటుంది. ధరలు పెరిగితే పెరగడం.. తగ్గితే తగ్గడం జరుగుతుంది. సిల్వర్ ఈటీఎఫ్‌లూ ఇంతే.

### లాభాలివీ..

గోల్డ్–సిల్వర్ ఈటీఎఫ్‌లను మార్కెట్ ట్రేడింగ్ సమయాల్లో సులభంగా అమ్ముకోవచ్చు లేదా కొనవచ్చు. ధరలు పారదర్శకంగా ఉంటాయి. ఇక భౌతిక బంగారం మాదిరి వీటిని ఇండ్లలో, లాకర్లలో నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదు. అపహరణ సమస్యలుండవు. రూ.100 నుంచి కూడా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. అయితే మార్కెట్ రిస్కులకు లోబడి ఈ పెట్టుబడులుంటాయి. కాబట్టి పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవాలి.

### పన్ను ప్రోత్సాహం

గోల్డ్–సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులకు మదుపరులు ఇంతలా ఆసక్తి కనబర్చడం వెనుక పన్ను ప్రోత్సాహకాలూ ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఈ ఏడాది జూలైలో లోక్‌సభలో ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో పన్నులను సవరించడం ఈ ఈటీఎఫ్‌లను మరింత ఆకర్షణీయం చేసింది. జూలై 23 నుంచి కొత్త పన్నులు అమల్లోకి వచ్చాయి. వీటి ప్రకారం ఏడాదికిపైగా ఉంచుకున్న ఈటీఎఫ్‌లను అమ్మడం ద్వారా పొందే లాభాలపై 12.5 శాతం క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పడుతుంది. ఏడాదిలోపే అమ్మేస్తే సదరు మదుపరి ఆదాయ పన్ను (ఐటీ) స్లాబ్ రేటు ప్రకారం పన్నులుంటాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# బిజినెస్..

## రాష్ట్రంలో 'షూఆల్స్' స్మార్ట్ బూట్ల తయారీ!

### 300 కోట్లతో ఏర్పాటుకు ముందుకొచ్చిన కొరియా సంస్థ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మెడికల్, స్మార్ట్ బూట్ల తయారీలో అగ్రగామి సంస్థయైన కొరియాకు చెందిన 'షూఆల్స్'..తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి 750 ఎకరాల స్థలం కావాలని, దీంట్లో రూ.300 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతామని షూఆల్స్ ప్రతినిధులు కోరినట్లు ఆయన వెల్లడించారు. 87 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే 'గిగా ఫ్యాక్టరీ' ప్రతిపాదన కూడా కంపెనీ ప్రతినిధులు చేసినట్లు మంత్రి చెప్పారు. అడుగు భాగాన మెడికల్ చిప్ ఉండే బూట్లతో పదివేల అడుగులు వేస్తే గంటకు 25 వాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే షూతోపాటు డయాబెటీస్, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం కలిగించే పలు రకాల ఉత్పత్తుల తయారీకోసం 750 ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రతిపాదించారని తెలిపారు. ఈ ప్లాంట్లో తయారుకానున్న ఉత్పత్తులు దేశీయ అవసరాలతోపాటు అమెరికాతోపాటు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయాలనుకుంటున్నది. బూట్ల అడుగు భాగాన జీపీఎస్ ఉండే షూలతో పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ట్రాక్ చేయవచ్చని తెలిపారు. ఈ షూ ధరించిన వారు ప్రమాదానికి గురైనా, మరే ఆపదలో చికుకున్నా కుటుంబ సభ్యులకు సిగ్నల్స్ వెళ్లనున్నాయి.



# దిగజారుడు రాజకీయాలు మానుకో చిరుమర్తి




- మా రామన్నపేట ప్రజల ప్రాణాలతో ఆడుకోకు
- పోరాట ప్రారంభం నుండి ఎక్కడున్నారు లింగయ్య
- రండి పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అందరం కలిసి కోట్లాడుదాం
- స్కూల్ విద్యార్థులు ప్రధాన భూమిక పోషించారు
- ప్రభుత్వం నుండి ప్రకటన వచ్చేవరకు వదిలిపెట్టం
- ఇంతలా దిగజారి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

- రామన్నపేట మీడియా సమావేశంలో పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో జెపి గార్డెన్లో అఖిలపక్ష నాయకులు శుక్రవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జరిగిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణ కి హాజరైనటువంటి ప్రతి ఒక్క వ్యక్తికి ధన్యవాదాలు తెలుపుతూ మండల ప్రజలు మొత్తం ముక్తకంఠంతో ఈ ఫ్యాక్టరీ మాకు వద్దు అని నిరాకరించారని అన్నారు. ఇక్కడ కంపెనీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని ప్రజలందరూ ఏకతాటి మీద ఉంటే, ప్రజాభిప్రాయ సేకరణ రోజు బయట ప్రాంతాల వ్యక్తులు వచ్చినట్లు గుర్తించి వారిని అక్కడి నుండి పంపించడం జరిగిందని తెలియజేశారు. 20 రోజుల ప్రణాళికలో పూర్తిగా సిమెంట్ ఫ్యాక్టరీని నిషేధించాలని నిర్వహించామని, ఎటువంటి రాజకీయాలకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగామని మూడు రోజుల ముందు టిఆర్ఎస్ పార్టీ సొంత ఎజెండాతో ముందుకు పోయిందని పేర్కొన్నారు. చివరిలో టిఆర్ఎస్ పార్టీ రాజకీయ రంగవల్లి ఆగం చేశారని ప్రభుత్వం నుండి ప్రకటన వచ్చేవరకు కూడా ఈ వేదిక ద్వారా అడ్డుకుంటున్నామని అన్నారు. ఈ వేదిక ద్వారా రాజకీయం చేయదలుచుకోలేదని తెలియజేశారు. డీసీఎంలలో మందిని తరలించారనేది దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే అయినటువంటి చిరుమర్తి లింగయ్య ఈ వేదికలో పాలుపంచుకోకపోవడం విడ్డూరమని కొనియాడారు. అక్కడికి తరలివచ్చిన ప్రజలను కూడా డబ్బులు బిర్యానీ ప్యాకెట్లని అనడంతో వారిని కించపరిచినట్లేనని అన్నారు. రాజకీయంగా పబ్బం గడపడం కోసమే ఈ వేదిక గురించి అవమానంగా మాట్లాడుతున్నారని, ఇంత దిగజారి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రామన్నపేట ప్రజల ప్రాణాలతో చెలగాటవాడుతూ రాజకీయం చేయవద్దని, ఈ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకి మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా అనుకూలంగానే ఉన్నట్లుగా కనిపిస్తుందన్నారు. కంపెనీ విరమించుకునే విషయం ప్రభుత్వం గానీ, యాజమాన్యంగానీ అధికారికంగా ప్రకటించే వరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..



**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిధి శంభీపూర్ కార్యాలయం లో శుక్రవారం.మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన 34 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 లబ్దిదారులకు రూ.13,14,000/- చెక్కులను అందజేసినట్లు తెలియజేశారు. ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు సాయి యాదవ్, భారత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## తిరుపతిరెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన హనుమాండ్ల తిరుపతి రెడ్డిని శుక్రవారం నాడు రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు మండల పార్టీ నాయకులు రెంటలా గోవర్ధన్ రేడ్డి, చిర్ర మల్లయ్య,గబ్బేట బాబు,ఊళ్ళే%శీ%గల యాదగిరి,ఊళ్ళే%శీ%గల నర్సయ్య,గిరగాని రాజు,సారంగం, చెడుపాక వెంకట్, సుదర్శన్, శ్రీను, గు%శీ%టుక యాకయ్య మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న... కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొలనుకొండ రాజయ్య..

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లె గ్రామంలో ఇందిరమ్మ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానం కల్పించాలని గోలన్ కొండ రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వేసిన ఇందిరమ్మ కమిటీ నీ రద్దు చేయాలని కోరారు... అందులో తన పేరు ఉందని చెప్పి తర్వాత సంబంధం లేని పార్టీకి కార్యకర్తలని చెప్పడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. తాను ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, తన తండ్రి కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేయడం జరిగిందని అన్నారు. కానీ తాను సిపిఎం పార్టీకి సంబంధం లేకుండా ఆ పార్టీలో కార్యకర్తని అని చెప్పడం తప్పు అని అన్నారు. ఇప్పటికైనా ఆ కమిటీని రద్దుచేసి, గ్రామ శాఖ అధ్యక్షుడిని తొలగించాలని కోరారు. తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గోలన్ కొండ రాజయ్య.. సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా పేపర్ స్టేట్మెంట్ రావడంతో అతను ఆ పార్టీలోకి వెళ్లాడని అందుకే అతనికి ఇందిరమ్మ కమిటీలోకి తీసుకోలేదని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయినా కాంగ్రెస్ పార్టీలో కాకుండా సిపిఎం పార్టీలో తిరుగుతున్నాడని అందుకే అతని కమిటిలోకి తీసుకోలేకపోయామని అన్నారు. తాను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తని చెప్తున్నాడు కాబట్టి రానున్న రోజుల్లో ఏదైనా అవకాశం ఉంటే స్థానం కల్పిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మూల రాజిరెడ్డి , కంసాని బుచ్చిరెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, స్థానిక రాజు, పచ్చ పురం రాజు, మేకల మహేష్, మల్లయ్య, జంగమల్లేశా, దొమ్మాట నరసయ్య, సత్తయ్య, దొమ్మాట శ్రీను, సిద్దులు, బుచ్చిరెడ్డి, సిద్దయ్య , కొమ్మ సిద్దయ్య , పయ్యవుల శ్రీను, నర్సింలు , కిష్టయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఓపెన్ హౌస్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ను కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డీస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ ఐ నారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అతిసారా నియంత్రణకు కలెక్టర్ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగ బృందం

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలో వరుసగా అతిసారా వీధి వీధిన వ్యాపించడం వలన గురువారం రోజున చింతలపాలెం గ్రామానికి చెందినటువంటి ఇద్దరు వ్యక్తులు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పాల్ అత్యవసరంగా అధికారులను మండల కేంద్రానికి వెళ్లవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది . ఆదేశాల మేరకు శుక్రవారం రోజున అతి సారా ఎక్కువగా ఉన్న బజార్లలో ఉపయోగిస్తున్నటువంటి మోటారు బోర్లను త్రాగకుండా నిలిపివేయాలని వారికి నీరు కొరకు పక్క గ్రామమైనటువంటి మల్కాపురం మంచి మిషన్ భగీరథ ట్యాంకర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని అప్పటివరకు ప్రజలు అందరూ నీటిని కాచి వడపోసుకొని త్రాగాలని తెలిపారు . అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి 36 బోర్ల నీటి శాంపిల్స్ తీసుకొని వాటిని హైదరాబాదు ల్యాబ్స్ కి పంపిస్తున్నామని వాటి ఫలితాలు వచ్చేవరకు అధికారులు నీటిని పంపిణీ చేస్తారని తెలియజేయడం జరిగింది . మిషన్ భగీరథ నీళ్ల ప్రజలకు అందుతున్నాయో లేదో అని అధికారులు పరిశీలించగా ఏ ఒక్క వాటర్ ట్యాంక్ నుంచి ప్రజలకు నీరు అందించటం లేదని గ్రామంలో ప్రతి సమస్య నోట్ చేసుకొని కలెక్టరు కి తెలియజేస్తామని జెడ్పీ సీఈవో అప్పారావు తెలియజేశారు . వీరితోపాటు డిపిఓ నారాయణరెడ్డి, డిఎంహెచ్వో కోటాచలం , మిషన్ భగీరథ అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వో డి, డి ఎల్ పి ఓ, ఎమ్మార్వో ,ఎంపీడీవో, ఆర్డబ్ల్యాఎస్ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ యువకులు ,పెద్దలు జరిగింది .

## సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల కోసం పని చేస్తా

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల అక్టోబర్ 25 అక్షిత ప్రతినిధి:**



జనగామ నియోజకవర్గంలోని అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యతగా ప్రజల కోసం పని చేస్తానని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణలోని రేణుక గార్డెన్ లో చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి, దూల్మెట మండలాలకు చెందిన 64మంది లబ్ధిదారులకు 17,94,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయంలో పదేళ్లు సీఎం సహాయ నిధి ఎక్కువ శాతం ఇచ్చామని, ఇప్పుడు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొంత శాతం మాత్రమే ఇస్తుందని,కానీ నేను ప్రభుత్వాన్ని ఎక్కువ శాతం ఇవ్వాలని కోరుతు న్నానని తెలిపారు. 10నెలలో ఇప్పటివరకు సీఎం ఆర్ఎఫ్ 700 చెక్కులు ఇప్పించడం జరిగిందని, నేను ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు, ముత్తిరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు దరఖాస్తు చేసుకున్న 450 సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించాను. మిగితావి నేను ఎమ్మెల్యే గా అయ్యినప్పటి నుంచి ఇప్పిస్తున్నాను తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నీలిమ హాస్పిటల్ లో ఊరు నుండి వచ్చిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రతి సంక్షేమ పథకం అర్హులైన కుటుంబానికి ఇప్పించే బాధ్యత తీసుకొని ప్రజల కోసం పని చేస్తున్నానని, అదేవిధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాలుగు మండలాల మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువజన నాయకులు బోడెపూడి రాజా పుట్టినరోజు వేడుకలు

**-అభిమానుల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం, అన్నదానం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు బోడెపూడి రాజా పుట్టినరోజు సందర్భంగా బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని తల సేమియా పిల్లల కోసం తల సేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బోడెపుడి రాజా ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి మరియు మిత్రబృందం పాల్గొని సరదాగా బోడేపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు బోడెపుడి రాజా ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## 21న ధర్మ యుద్ధానికి సిద్ధం

**డిసెంబర్ 21న మాదిగలు హైదరాబాదుకు తరలాలి**

**సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఎస్సీ వర్గీకరణ అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం**

**విద్యా ,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న మాదిగ యువత**

**సీఎం సీటు పదిలం కోసం వర్గీకరణను పట్టించుకోని సియం రేవంత్ రెడ్డి**

**వచ్చే నెల 4 నుంచి మాదిగల ధర్నాలు, 16 నుంచి రథయాత్రలు**

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**


**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**



ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం మాదిగలు మరో ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని అందుకోసం డిసెంబర్ 21 న హైదరాబాదుకు మాదిగలంతా లక్షలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక టీఎన్జీవోస్ భవన్ లో శుక్రవారం జరిగిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . తొలుత స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి డప్పు వాయిద్యాలతో మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికారు. భారీ ప్రదర్శనతో టీఎన్జీవోస్ భవన్ కు వేలాదిగా చేరుకున్నానంతరం మహాసభను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఎ, బి ,సి ,డి ల అమలు చేయించుకోవడం కోసం వచ్చేనెల 4 నుంచి మాదిగలు మండల కేంద్రాల్లో భారీ ఎత్తున ధర్మాలు, 16 నుంచి రథయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ , అసిస్టెంట్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీలో , ఎంబీబీఎస్ సీట్లు కేటాయింపులో మాదిగ బిడ్డలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయకపోతే ఇక ముందు జరిగే గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీ లోను మాదిగలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకపోవడంతో మాదిగ బిడ్డలు విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని తెలియజేశారు. సీఎం సీటు కాపాడుకోవడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా కమిటీల పేరుతో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. తమ వాటా తెచ్చుకునేంతవరకు మాదిగలు తమ పోరాటాన్ని అప్రమత్తంతో కొనసాగించాలని పిలుపునిచ్చారు. సభానంతరం మందకృష్ణ మాదిగను ఉద్యోగులు, జర్నలిస్టులు గజమాలలతో , శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు దేవేంద్ర ప్రసాద్, గుండపాక నరసయ్య, కొత్తపల్లి గురు ప్రసాద్, సుధాకర్, జిమ్మీ శ్రీనివాస్, జమలయ్య,రత్న మహర్షి, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్, విహెచ్పిఎస్ , ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభలో ప్రముఖ టీవీ సింగర్ మోదుగు గోవిందరావు, పమ్మి రవి తదితర కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, డప్పు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA






# పుష్-2 విడుదల తేదీ ప్రకటన

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ గురువారం మీడియా ముందుకు వచ్చారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతోపాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ డిసెంబర్ 6 కంటే ఒక రోజు ముందే డిసెంబర్ 5 దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ – అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో 'పుష్ప ది రైజ్' చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? వాటిని ఎలా ఎదుర్కొన్నాడు? అనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. రిలీజ్ డేట్ ప్రకటించడంతో త్వరగా చిత్రనిర్మాణం పూర్తి చేసే పనిలో పడ్డారు.




# వార్-2లో మరో స్టార్ షారూఖ్ అంటూ..వార్తలు



మంచి కథ అయితే చాలు ఏ భాష సినిమాపైనా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. దానికి తగట్టే హీరోలు కూడా కథలు, కాంబినేషన్‌లు ఎంపిక చేసుకుంటున్నారు. మల్టీస్టారర్‌కు కొత్త డెఫినేషన్ ఇస్తున్నారు. టాలీవుడ్ లహీరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి సినిమా చేయడం, దానికి పాన్ ఇండియా ఇమేజ్ రావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. మల్టీస్టారర్స్‌లో కూడా కొన్ని కాంబోలు అబ్బా ఏం కాంబినేషన్‌రా అనిపిస్తాయి. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా అవుతుంటాయి. అలాంటి కలయికే ఎన్టీఆర్(ఔబిస) - హృతిక్ రోషన్ ఊసతిబిరతీ ఖీనీబరజీని). వీరిద్దరూ కలిసి 'వార్ 2'లో కలిసి నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర' తరవాత ఈ సినిమా కోసం కాల్షీట్లు కేటాయించాడు తారక్. కొన్నాళ్ల క్రితం 'వార్-2'కి సంబంధించిన కొంత చిత్రీకరణ జరిగింది. ఇప్పుడు మరో షెడ్యూల్ మొదలైంది. ఎన్టీఆర్, హృతిక్ లపై యాక్షన్ దృశ్యాలతోపాటు ఓ పాటను తెరకెక్కించనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో షారుక్ ఖాన్ కూడా నటించబోతున్నాడని ముంబై మీడియా చెబుతున్నాయి. ఇందులో షారుఖ్ ఓ యాక్షన్ ఎపిసోడ్ లో కనిపిస్తారని, 'పఠాన్' సినిమాలో కనిపించిన లుక్‌లో ఉంటారని టాక్. అంతేకాదు.. ఎన్టీఆర్, హృతిక్, షారుఖ్ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. అదే నిజమైతే థియేటర్లో అభిమానులకు పూనకాలే. షారుక్‌కు గెస్ట్ రోల్ లో ఎంట్రీ ఇవ్వడం, తన అభిమానుల్ని అలరించడం బాగా సరదా. అందులో భాగంగానే ఈ గెస్ట్ రోల్ కు 'ఓకే' చేశాడని తెలుస్తోంది. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# అందుకే మా చిత్రానికి టాక్సిస్ అని పెట్టాం: యశ్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించు కున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా అని యశ్ చెప్పారు. దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు.

# అనుకోకుండా వచ్చి..అగ్ర నటుడిని అయ్యా

### చిత్ర పరిశ్రమకు ఎంట్రీపై సూర్య వెల్లడి

భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో చిత్ర పరిశ్రమ ఎంట్రీకి సంబంధించి గల కారణాన్ని వివరించారు. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు.



# బిసి గురుకుల పాఠశాలకు చేయూత

## రూ.2 లక్షల విరాళం





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బిసి గురుకుల పాఠశాలకు బోగవిల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ నుండి రూ.2,00,000ల విలువ గల టేబుల్స్, కుర్చీలు, రాక్స్ 100000/- విలువగల స్టడీ మెటీరియల్ బుక్స్, పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా బిసి గురుకులాల ఆర్సిఓ సంధ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ బివిఆర్ చౌదరి



కృషిని అభినందించారు. టీచర్స్ తో కలిసి సునీత ఫౌండేషన్ చైర్మన్ భోగవిల్లి వెంకటరమణ చౌదరిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన

చేర్యాల అక్టోబర్ 25 అక్షిత ప్రతినిధి:




చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, సోషల్ మీడియా సెల్ ఫోన్ మరియు తదితర అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించిన చేర్యాల సిఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం. ఈ సందర్భంగా చేర్యాల సీఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బాలికల మరియు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగం, బాల్యవివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు, తదితర అంశాలపై క్లుప్తంగా వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మిమ్మల్ని ఎవరైనా రోడ్లపై వేధించినట్లయితే పోలీస్ స్టేషన్ కు100 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోతి, అధ్యాపకులు, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ బృందం సైదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల నిషేధంపై నాంపల్లిలో భారీ ర్యాలీ

- యువత మద్యం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి
- మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య

నాంపల్లి, అక్షిత న్యూస్:

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలనుసారం నాంపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అక్రమ మద్యం గుడుంబా గంజాయి మాదక ద్రవ్యాల బెల్ట్ షాపుల నిషేధంపై భారీ ఎత్తున ర్యాలీ వాతావరణాన్ని దద్దరిల్ల చేసింది. ప్రజలు గ్రామాలలో బెల్ట్ షాపులు తొలగించాలని ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో మహిళలు ప్రజలు యువకులు సామాజిక కార్యకర్తలు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మహిళలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా స్థానిక తాసిల్దార్ కార్యాలయము నందు తాసిల్దార్ దేవాసింగుకు మండల వ్యాప్తంగా మద్యపానం నిషేధించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులుకత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య మాట్లాడుతూ నాంపల్లి మండల వ్యాప్తంగా సంపూర్ణ మద్య నిషేధం నిర్మూలించాలని



అదేవిధంగా నాంపల్లి మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులపై నిషేధం విధించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజలకు యువతకు మంచి జరగాలని ఉద్దేశంతోటి మంచి ఆలోచన చేసి మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని ఇట్టి విషయమై పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. బెల్ట్ షాపుల వల్ల మద్యం విక్రయం వల్ల కుటుంబాలు కుదేలవుతాయని యువత భవిష్యత్ ప్రమాదంలో పడుతున్నదని వారు అన్నారు. ఈ ర్యాలీ వాతావరణాన్ని దద్దరిల్ల చేసింది.బెల్ట్ షాపులు తొలగించండి సమాజాన్ని రక్షించండి అనే నినాదాలతో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

# అకాల వర్షం... పంటకు నష్టం







## ప్రతి రైతుకు నష్ట పరిహారం

## రైతులకు అండగా బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన వరి పంట నష్టం.. కన్నీరు పెట్టుకుంటున్న రైతులను పరామర్శించి పంట పొలాలను వ్యవసాయ అధికారులతో కలసిమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసి నష్టపోయిన ప్రతీ రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని ఇది రైతు ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు ఎప్పుడూ అండగా నిలబడతామన్నారు. పంటల పరిశీలనతో రైతులు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చిన్న పత్రికలకు అండగా ఉంటాం

- ●అక్రిడిటేషన్ కార్డులు పెంచేందుకు కృషి
- ●టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చిన్న పత్రికలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో చిన్న పత్రికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పత్రికలకు అక్రిడిటేశన్ కార్డులు, అఫ్ గ్రేడ్ విషయంలో ఎదుర్కొంటున్న పలు అంశాలను దృష్టికి తేగా ఆయా సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్, అక్రిడిటేశన్ మార్గనిర్దేశకాల ప్రత్యేక కమిటి చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.2018 నుంచి అఫ్ గ్రేడ్ పెండింగ్ ఉన్న విషయంతో పాటు అక్రిడిటేశన్ కార్డులను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలోనూ చిన్న పత్రికలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. టియూడబ్ల్యూజే- ఐజేయూకు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ కు ఆయా జిల్లాల్లోని మీడియా అక్రిడిటేశన్ కమిటీల్లోనూ సభ్యులుగా ఉంటారన్నారు. పదేళ్లుగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యల పట్ల తమకు అవగాహన ఉందని, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా చిన్న పత్రికల సంఘం నేతలను అభినందించారు. ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, ఐజేయూ జాతీ య కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి,యూనియన్ నాయకులు బొమ్మపాల వెంకటయ్య, షేక్ అహ్మద్ అలీ, కొమర్రాజు శ్రీనివాసులు, మక్సుద్ అహ్మద్, కోటగిరి చంద్రశేఖర్ సోమారపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

సూర్యాపేట అక్షిత బ్యూరో

చివ్వేంల మండలం బండమీద చందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారం తో, తెలంగాణ యువజనసంఘము ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులకు నోట్ బుక్స్, గ్రామర్ బుక్స్, డిక్షణరీ లు జామెట్రి బాక్స్ లు మహనీయుల చిత్ర పటాలు,టీచర్ బ్యాగ్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య ముఖ్య అతిది గా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ మహేష్ హాజరై మాట్లాడుతూనేటి బాలలే రేపటి పౌరులు అని భవిష్యత్తు భారత దేశం తరగతి గది లోనే నిర్మాణం అవుతుందని, విద్యార్థులు చదివు ని ఇష్టపడి చదవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్, తెలంగాణ యువజన సంఘముఎల్ల వెళ్లాలా సహాయం అందేంచెందుకు సిద్ధంగా ఉంటుంది అని ఈ



సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు చెరుకు నగేష్ గౌరవ సలహాదారు గుద్దేటి చిన్న వెంకన్న, భూక్యా వెంకన్న, మరియు యువజన విభాగం నుండి కోడి రవి,గుద్దేటి మధుసూదన్ శిగ నాగరాజు కోడి లక్ష్మణ్ ముక్కంటి,మల్లేష్ మరియు పాఠశాల ల ఉపాధ్యాయులు గురు మూర్తి రామ్మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.


**SOUTH CENTRAL RAILWAY**

Follow us on @SCRailwayIndia Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

**Notice No: GNT/C. 79/Catering/e-Auction/6/2024**
**Date: 25.10.2024**

**Combined Monthly catalogue of Guntur Division for commercial earning contracts awarding through 'e' - auction leasing**

The Sr. Divisional Commercial Manager, South Central Railway, Guntur Division, Guntur on behalf of the President of India, invites e bids through e-auction leasing module of IREPS web portal. The details of the Catering catalogues published are as under.

Catering Stalls e-auction on 05-11-2024

| Sl. No. | Types of contract | Station / Category Location | Contract Tenure | EMD Value | Auction Commencement Date and time |
|---|---|---|---|---|---|
| 1 | Juice Bar | Sattenapalli-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 2 | Juice Bar | Nadikudi-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 3 | Tea Stall | Macherla-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 4 | Tea Stall | Repalle-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 5 | Tea Stall | Donakonda-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 6 | Tea Stall | Donakonda-D (PF No. 2 & 3) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 7 | Juice Bar | Cumbum-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 8 | Juice Bar | Cumbum-D (PF No. 2 & 3) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 9 | Tea Stall | Vemuru-D (PF No.1) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 10 | Tea Stall | Cumbum-D (PF No. 2 & 3) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |
| 11 | Tea Stall | Nalgonda-B (PF No. 2) | 5 years | 5% of bid value | 11:00 hrs of 05.11.2024 |

It is the responsibility of the tenderer to obtain digital signature certificate and register themselves in ireps 'e' auction leasing in for participating in E-tenders. The prerequisites for registration and for participation in 'e' auction leasing through ireps portal are available under manual and guidelines of www.ireps.gov.in portal. The tenderer should submit the requisite documents to the office of the under signed when called for. Railway Administration cannot be held responsible for any hindrance caused in the IREPS portal during the payment or uploading of documents required in connection with the tender. Tenders received without fulfilling all the conditions stipulated in the tender form shall be summarily rejected. Complete details of the above tender is available in e auction leasing module of www.ireps.gov.in portal.

A1392 Divisional Commercial Manager, Co-ord, Guntur


Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
తెలంగాణ దిక్సూచి
శనివారం, 26 అక్టోబర్ 2024 పేజీలు : 8



స్టాల్స్‌ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



వార్త 8లో

# 150 ఎకరాల్లో అయిల్ ఫాం తోటలు పెంచాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి

నవంబర్ 10 లోపు ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఆయిల్ పామ్ తోటల పెంపకం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.



వార్త 2లో



## ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ వెంకటస్వామి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

వార్త 8లో



## న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శినీ మర్యాదపూర్వకంగా కలిసిన అదికారులు

వార్త 8లో

## గ్రేటర్ వరంగల్ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే తో కలసి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గల గ్రేటర్ వరంగల్ లోని 13 డివిజన్లలో పలు పథకాల క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, శానిటేషన్, అంతర్గత రహదారులు జంక్షన్ల అభివృద్ధి, స్మశాన వాటికలు, వీధి దీపాలు తదితర అంశాలపై డివిజన్ల వారీగా అధికారులతో కూలంకషంగా సమీక్షించి సమర్ధంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.



# పది రోజుల్లో ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి




వార్త 2లో



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

వార్త 8లో

# 150 ఎకరాల్లో అయిల్ ఫాం తోటలు పెంచాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నవంబర్ 10 లోపు ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఆయిల్ పామ్ తోటల పెంపకం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, మైక్రో ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్లు, పతంజలి ఫుడ్ ఫీల్డ్ స్టాఫ్ హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ఆయిల్ పామ్ తోటలను పెంచడం రైతులకు ఒక మంచి అవకాశం అని, ఈ పంటలు వేసిన రైతులు ఎట్టి పరిస్థితులలో నష్టపోయేది ఉండదని, అలాగే ఆయిల్ పామ్ తోటలు సాగు చేయడం సులభమని, పంట వచ్చిన తర్వాత కొంటారో లేదో అన్న అనుమానం అవసరం లేదని, ప్రభుత్వం ముందే ఆయిల్ పామ్ తోటలు పండించిన రైతులతో ఒప్పందం కుదుర్చుకొని, ధరను సైతం ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇదివరకే నల్గొండ జిల్లాలో 10,000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను పండించడం జరుగుతున్నదని, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు మరి కొంచెం కష్టపడి మరో 15000 ఎకరాలలో ఆయిల్ పామ్ పండిస్తే సంక్రాంతి నాటికి జిల్లాలో ఆయిల్ పామ్ కంపెనీ ఎక్కడ పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అందువల్ల వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు నవంబర్ 10లోగా గుర్తించడమే కాకుండా, రైతుల ద్వారా డీడీలు చెల్లించేలా చూడాలని అన్నారు. వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం మందగించిందని, ఈ నెల 26 తర్వాత ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను నిజమైన రైతులకే అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జనవరి 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల సన్నధాన్యాలకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందులో వెరైటీల వారిగా సన్నధాన్యాన్ని కొనాలని చెప్పారు. ధాన్యం అమ్మిన రైతులకు ,పత్తి రైతులకు తక్షణమే వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ విషయంలో వ్యవసాయ అధికారులు బాగా పనిచేయడం పట్ల ఆయన అభినందిస్తూ ఇంకా రుణమాఫీ కావలసిన రైతులకు రుణ మాఫీ అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ విషయంలో వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,ట్రైనర్ సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

# పది రోజుల్లో ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి ..కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో వారం, పది రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .గ్రామాలలో పారిశుద్ధ్యం, వనమహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణ, తాగునీరు, విద్యుత్తు తదితర పనులు నిరంతరం నిర్వహించేలా చూడాలని, గ్రామ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరు కావడం తప్పనిసరి అని ,ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వచ్చే వారం నాటికి మండలాలు, మున్సిపాలిటీలోఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఎంపీడీవో వారి పరిధిలో ప్రతిరోజు 2 లేదా 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నది లేనిది ధాన్యం కొంటున్నది లేనిది దృష్టి సారించాలని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు తక్కువగా జరిగాయని, ఇకపై తేమ సరిపోయినంతగా వచ్చే అవకాశం ఉన్నందున వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువగా అమ్ముకోకుండా తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.సోషియో ఎకనామిక్స్ సర్వే కి సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ,నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర బీసీ కమిషన్ జిల్లాలో సోషియో ఎకనామిక్ సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.కాగా మండలాల నుండి హాజరైన పలువురు మండలాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, గ్రామపంచాయతీల ద్వారా నిర్వహించే అన్ని కార్యక్రమాలు మెరుగయ్యాయని, గ్రామాల్లో జ్వర కేసులు నమోదు కావటం లేదని, షెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాల నిర్వహణ బాగుందని ,రహదారులకు ఇరువైపుల నాటే మొక్కలు ,సంస్థలలో మొక్కలు బాగున్నాయని, అలాగే వివిధ ప్రభుత్వ సంస్థల పనితీరు సైతం బాగుందని కలెక్టర్ కు వివరించారు.ఇందుకు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాలలో, అన్ని గ్రామాలలో ఇదే ఒరవడిని కొనసాగించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# నుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### బిఆర్ఎస్ నేతలపై శంకర్ నాయక్ తీరు సరి కాదు

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై విమర్శలు చేయడం తగదు

### సోషల్ మీడియా ప్రచారమే బిఎల్ఆర్ చేసింది ఏమీ లేదు

### బిఆర్ఎస్ గిరిజన నాయకులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్,




భూపాల్ రెడ్డిలపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు అదవిదేవులపల్లి మాజీ ఎంపీపీ బాలాజీనాయక్, ఎల్.హాథీరాంనాయక్, మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్, డి.రవినాయక్ లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల నుంచి ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. నల్గొండ జిల్లాలో ఇసుక మాఫియా కాంగ్రెస్ నేతల కనుసన్నలలోనే నడుస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీ లాగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. శంకర్ నాయక్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే కాంగ్రెస్ నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దామరచర్ల మండలం భూఆక్రమణల్లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఒక్క ఆధారం ఉన్న చూపాలని, ఆధారం లేకుండా కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సోషల్ మీడియాలో ప్రచారం తప్ప చేసిందేమీ లేదన్నారు. శంకర్ నాయక్ మాట్లాడిన తీరు సరైంది కాదని తన మాటలను ఉప సంహరించుకోవాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ లు రవీందర్ నాయక్, పాచు నాయక్, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ నాయకులు పి.శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస్, వీర్లపాలెం బిఆర్ఎస్ నాయకుడు వినోద్ నాయక్, ఎండీ.ఫయాజ్ పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సన్మానం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొత్త తండా( జగన్నాధపల్లి) ఎంపీపీఎస్ లో చదువుకుని 2024 డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాక పద్మావతి, ఉపాధ్యాయురాలు రెహానా బేగం లు మాట్లాడుతూ తండాకు చెందిన ముగ్గురు యువకులు 2024 డీఎస్సీ లో ఉపాధ్యాయులు ఎంపిక కావడం సంతోషకరం అన్నారు. తమ పాఠశాలలో చదువుకుని ఉపాధ్యాయులైన బోడ గణేష్( మైలారం పాఠశాల), బోడ సురేష్( ఊకల్ పాఠశాల), బోడ నరేష్(మైలారం పాఠశాల) లను సన్మానం చేసినట్లు తెలిపారు. కష్ట పడి చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవడం ఆనందంగా ఉందని వీరిని ఆదర్శంగా తీసుకుని మిగితా వారు సైతం చదువులో రాణించి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# మూసి బాధితులకు అండగా బిజెపి చేపట్టిన మహా ధర్నా..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ రథసారథులు గంగాపురం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసి బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది అని తెలుపుతూ, ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి డివిజన్ల వారీగా పెద్ద ఎత్తున బయలుదేరుతూ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మల్చుడానికి ఎన్నెన్నో నాటకాలు ఆడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉండి హైడ్రా పేరుతో ఐడ్రామాలు చేస్తూ పేదల ఇండ్లను కూలుస్తూ వారు కన్న కలలను కాల రాస్తున్నారని ఈ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వం కాదని- పెద్దొల్ల ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కనుసైగల్లో పనిచేసే ప్రభుత్వాన్ని మండిపడుతూ పేదవారి కోసం భారతీయ జనతా పార్టీ తరఫున కొట్లాడడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలుపుతూ రేపు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల



విషయంలో చుక్కలు చూపిస్తుందని రవి కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, ఎల్లేష్, రమేష్, వసంత్ యాదవ్ ,రాధాకృష్ణ యాదవ్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, నరసింహ చారి, నర్సింగ్ యాదవ్, సురేష్ ,రాజు, ఆంజనేయులుయాదవ్,రమణయ్య, అజిత్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తన ఉదార స్వభావాన్ని చాటుకున్న రేషన్ డీలర్ ముంతాజ్ గారు



**ఆత్మకూరు ఎస్ అక్షిత న్యూస్**

మండలం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అరేంపుల రాములు గారి చిన్న కూతురు మిర్యాల సంతోష భవాని గారికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ నగర్ సూర్యపేట రేషన్ డీలర్ ముంతాజ్ తనవంతు సహాయంగా 30వేల రూపాయలు వారికి ఆర్థిక సహాయం చేసారు వారి యొక్క దాతృత్వానికి లిసూర్యాపేట జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు మరియు షేక్ ఖాజా,పి నాగయ్య, బి శైలజ, ఏపూరు రేషన్ డీలర్ వెంకన్న అసోసియేషన్ తరపున ముంతాజ్ ని అభినందించినారు.

# పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి

## తప్పులకి ఆస్కారం లేకుండా అంతర్జాలంలో నమోదు చేయాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పశుగణన పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 21 వ జాతీయ పశు గణనను జిల్లా పశు సంవర్ధక అధికారి శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకి ఒక్కసారి లెక్కిస్తారని జిల్లాలో 21 వ జాతీయ పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 02 ఫిబ్రవరి 2025 వరకు చేపట్టడంజరుగుతుందన్నారు. జిల్లా పశు సంవర్దన అధికారి నోడల్ అధికారిగా, 37 మంది డాక్టర్లు సూపర్ వైజర్లు గా, 139 ఎన్యూమరేటర్స్ గా పశు సంవర్ధక సహాయకులు,పారా సిబ్బంది, గోపాల మిత్రులు ఉంటారనితెలిపారు. గేదెలు,ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కోళు ,, పందులు, గాడిదలు, గుర్రాలు, బాతులు, కుక్కలు, కుందేళ్లు లాంటి 16 రకాల పెంపుడు జంతువుల సమాచారన్ని జాతుల వారీగా సేకరిస్తారన్నారు. పశు గణనకి సంబంధించి ఎలాంటి తప్పులకి అవకాశం లేకుండా ఖచ్చితంగా లెక్కించాలని ప్రతి ఇంటికి క్షేత్ర స్థాయి లో వెళ్ళి పశువులను లెక్కించి అక్కడే అంతర్జాలంలో నమోదు చేయాలని, అలాగే పోలీస్ స్టేషన్స్ లో, చర్చి లలో, మసీద్ లలో కుక్కలు పెంచుతారని అలాగే దేవాలయాల గోశాల ఆవులని అలాగే




డైరీ ఫారం లలో ఉన్న పశువులను ఎ ఒక్కటి వదలకుండా జాతుల వారీగా లెక్కించాలని అన్నారు. ప్రభుత్వం భవిష్యత్ లో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు పశు గణన ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పశుగణన చేయటం ద్వారా పిడుగులు, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పారదర్శకంగా సహాయ సహకారాలు అందించే విషయం లో చాలా ఉపయోగపడుతుందని అలాగే పశువులపై ఆధారపడి జీవించే కుటుంబాల జీవనోపాదికి తోడ్పడేలా కార్యక్రమాల రూపాకల్పనకు ఉపకరిస్తుందన్నారు. పశువులు ఉదయం 11గంటల తర్వాత పశుగ్రాసం కొరకు బయటకు వెళ్తాయి కాబట్టి పశుగణన ఉదయం పూటనే ప్రారంభించాలని, గ్రామం లో ఒక చివరి నుండి మరో చివరకు ఒక్క ఇంటిని కూడా వదలకుండా లెక్కించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, రోజు వారి గణన కి సంబందించి నివేదిక అందించాలని తెలిపారు. గ్రామ స్థాయి లో ఉండే పంచాయతీ కార్యదర్శి, మల్టి పర్పస్ వర్కర్ లను, స్వయం సహాయక బృందాల మహిళలను అవసరం ఉన్న చోట సహాయం తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమం లో ఎడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ పెంటయ్య, జిల్లాలోని డాక్టర్లు,పశు సంవర్ధక సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం.

**అక్షిత ప్రతినిధి సిద్దిపేట.**

పేద ప్రజల సంక్షేమము మరియు ఆరోగ్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధానలక్ష్యం అని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ అన్నారు. గత కొద్ది కాలంగా అనారోగ్య%శీ% తో బాధపడుతున్న సిద్దిపేట పట్టణ%శీ% భారత్ నగర్ కు చెందిన బగడ సంగీత కు వైద్య ఖర్చుల కోసం 1,50,000 రూపాయల %బూాజ% అంద చేశారు. పేద ప్రజల వైద్య ఖర్చుల కు %శ్రీశీఎ% ఉపయోగపడుతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పేర్కొన్నారు. ఈ రోజు వారికి 1,50,000 వేల రూపాయల చెక్కు ను కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో భాధితురాలి తండి దిలీప్ సింగ్ కు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది కానీ, ఎల్ ఓ సీలు కానీ తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చూస్తామని అన్నారు. అలాగే పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం భారిన పడి లక్షలాది రూపాయల ఆర్థిక భారంతో కొట్టుమిట్టడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో వెసులుబాటు దొరుకుతుంది అన్నారు. ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని



తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి మంద పాండు కె. సాంబమూర్తి గుర్రం అంజిరెడ్డి సీత బాలు చెంది శ్రీనివాస్ చెంది అంజిరెడ్డి మహేందర్ రెడ్డి వనజ సంతోషి నవీన్ ముదిరాజ్ సురేష్ శారద కవిత తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముస్లిం పండగ గ్యారమి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని మక్కా మాజీద్ లో మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఏం గౌసన్ ఆధ్వర్యంలో గ్యారమి షరీఫ్ గోడ పోస్టర్ విడుదల చేశారు ఎస్ ఏం గౌసన్ మాట్లాడుతూ గౌసేపాక్ గ్యారమి పండుగ ఎంతో పవిత్రంగా భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా వచ్చే శుక్రవారం నమాజ్ అనంతరం జమే మజీద్ నుండి మహబూబ్ సుభాని దర్గా వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యక్ష ప్రార్థనలు నిర్వహిస్తారు అనంతరం దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు మరియు శనివారం ఉదయం జమే మజీద్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ కరీం అష్రఫీ మొహమ్మద్ సర్తజ్ హుస్సేన్, మిర్జా నీసారా ఉల్లా బేక్, షేక్ ఆబిద్,ఖాళ్లు, ఆమీర్ హుస్సేన్, సయ్యద్ ఇసాక్ పాషా, సయ్యద్ ఖాయిరాత్ అల్లి, హెచ్ కె ఖాయమ్ చిస్తీ, అబ్దుల్ జబ్బార్, ఎస్ ఎస్ కె సలీం, హైమత్ ఖాన్ కాంగ్రెస్ యూత్ లీడర్ , షబ్బీర్ అలీ, అబ్దుల్ ఖాదర్, వాహేద్ రజా, తదితరులు పాల్గొన్నారు



# వర్గ,సామాజిక జమిలి పోరాటాలతోనే వ్యవస్థ నిర్మూలన సాధ్యం...

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**




ప్రస్తుత పరిస్థితులలో వ్యవస్థ నిర్మూలన వర్గ,సామాజిక జమిలి పోరాటాల తోనే సాధ్యం అని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి అన్నారు.శుక్రవారం రోజు మియాపూర్ యం ఏ నగర్ లో జరిగిన యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. దేశంలో బిజెపి,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రస్తుత పరిస్థితులు కార్పొరేట్ పెట్టుబడిదారుల ఆర్థిక అనుకుల విధానాలతో పాటు కుల,మత తత్వాలు మరింత బలపడే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి తన మతతత్వ విధానాలతో పాటు కార్పొరేట్ అనుకూల విధానాలు బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగానే కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ముకాస్తూ పాలిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గ సంక్షేమాన్ని రైతుల సంక్షేమాన్ని వ్యవసాయ విధాన అభివృద్ధి కోసం మాటలకే పరిమితమై పనిచేస్తున్నాయని అన్నారు. పేద సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉచిత పథకాల తో మోసగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రస్తుతం ఉన్న సమాజం ప్రజలకు అనుకూలంగా లేవని కార్పొరేట్ అనుకూల విధానాలు బలపడుతూనే ప్రజల మధ్య కుల మత బేధాలు ఎంత బలపడుతున్నాయని అన్నారు వీటికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు అలాగే సామాజిక పోరాటాలు జమిలిగా జరిగి ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మార్పు కోసం పోరాటాలు నిర్వహించాలని అదే కర్తవ్యం గా పనిచేస్తుందని అన్నారు. నిర్వహించే వర్గ సామాజిక పోరాటాలు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులై జయప్రదం చేయాలని నిచ్చారు. కర్ర దానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు,కమిటీ సభ్యులు కుంభం సుకన్య, వి.తుకారాం,ఇస్లావత్ దశరథ్ నాయక్ అంగడి పుష్ప తాండ్ర కళావతి బి. విమల ఎం.యాదగిరి,ఎం.వై కుమార్ డి. మధుసూదన్, బి కె నారాయణ,ఎండి నజీర్, కన్నా శ్రీనివాస్, పి శ్యాంసుందర్,యార్లగడ్డ రాంబాబు లు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షుడిగా కాశెట్టి పాండు



**చేర్యాల అక్టోబర్ 25 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన కాశెట్టి పాండును మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షుడిగా నియమించినట్లు మున్నూరుకాపు సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నాయకం మల్లయ్య వెల్లడించారు. ఈనెల 20న హైదరాబాదులో జరిగిన రాష్ట్ర మున్నూరుకాపు మహాసభలలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర అపెక్స్ కౌన్సెల్ సభ్యులు వి. ప్రకాశ్ చేతుల మీదుగా కాశెట్టి పాండు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపు యువతను ఏకతాటిపై తీసుకొచ్చి కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు నాయకం మల్లయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాశ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులపరిశీలన.. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, ప్రసాద్, సునీల్, ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద, యాదయ్య ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా చామల ఎంపిక కావడం హర్షనీయం!

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల పిసిసి నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పున్న రమేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రామన్నపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మంది చేనేత కార్మికుల కుటుంబాలు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జీవనం సాగిస్తున్నారని. స్థానిక పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా నియామకం కావడం వల్ల చేనేత కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు నేరుగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే సువర్ణ అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అనేక ప్రయోజనాలు జరిగే అవకాశం ఉన్నదనీ,చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీ ని రద్దు చేయించే అవకాశం



లభించింది తెలిపారు. త్వరలో రామన్నపేట మండలానికి చెందిన చేనేత కార్మికులతో ఎంపీ ని కలిసి క్షేత్రస్థాయిలో చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడానికి సహకరించిన పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శాశ్వత పరిష్కారం దొరికితేనే పనులు మొదలు పెట్టండి, ప్రజాధనం వృథా చేయవద్దు...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గత కొన్నేళ్లుగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు ఆగటం రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతుంది, ఎన్నో సార్లు కంప్లైంట్స్ ఇచ్చి, సందర్శనల అనంతరం నిధులు మంజూరు చేసి గత 2,3 రోజుల నుండి పనులు ప్రారంభించారు, ఎలా మల్లించబోతున్నారోనని స్థానిక కాలనీల నాయకులు,ప్రజలు తెలుసుకోగా వారికి షాక్ అయ్యి సమాధానం దొరికింది, స్థానిక కాలనీల వాసులు, నాయకులు రవికుమార్ యాదవ్ గారికి సమస్య వివరించగా శుక్రవారం రోజు లింగంపల్లి రైల్వే బ్రిడ్జి నాలా పనులను లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, స్థానిక కాలనీల వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలిగాని ఇక్కడ నీళ్లు నిలవకుండా వేరే దగ్గర సమస్య సృష్టిస్తాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనులు ఎలా చేపడతారని , సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కూడా చర్చించి జోనల్ కమిషనర్ ని కలిసి స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, వెంకటేశ్వరరావు, సోమయ్య యాదవ్, శ్రీను, నరసింహ యాదవ్, కిషోర్ , కృష్ణ, విజయ్, మరియు స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అలసత్వం వద్దు






వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు తెలిపారు. నెలవారీ నేర సమీక్షా భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీ, ఏసీపీ,ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు పాల్గొన్న ఈ సమావేశం ముందుగా పోలీస్ కమిషనర్ పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్,కేసుల దర్యాప్తు స్థితిగతులపై పోలీస్ కమిషనర్ సంబంధించిన పోలీస్ స్టేషన్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, సోషల్ మీడియా లోప్రచారం అయ్యే కథనలపై అధికారులు దృష్టి సారించాలని, అలాగే వదంతులు వ్యాప్తి చేసే వ్యక్తులు, సంస్థలపై కన్నేసి ఉంచాలని సిపి అధికారులకు సూచించడంతో పాటు శాంతి భద్రత అంశం పై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులతో పాటు, సిపి కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ వి బాగానికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్ అదనపు డీసీపీ రవి తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలి అనుకుంటే ..?ఈ కొత్త బిచ్చగాళ్లకు అయ్యే పని కాదు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మధిర నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నేతల తీరును తీవ్రంగా ఖండించారు. అధికారం పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసు వ్యవస్థ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజావ్యతిరేకత కూడబెట్టుకున్న తీరుతో మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రజలతో మమేకమవుతున్న విధానాలతో తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే పాలేరు ఖమ్మం మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ పోలీసులకు ఫ్రెండ్లీ పోలీస్ గా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కేసీఆర్ వారి కీర్తిని పెంచే విధంగా పాలనను కొనసాగించారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ నాయకులు పోలీసులను తప్పుడు కేసులకు ప్రోత్సహిస్తూ జిల్లాలో ఎప్పుడు లేని నూతన సంస్కృతికి తెరలేపుతున్నారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదు..? విచారణలో నిజాలు తేలినప్పటికీ చనిపోయిన రైతు పొలానికి ఇప్పటికీ హద్దులు పెట్టలేదు. అలాగే విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి. వెంటనే ఆ శాఖ ద్వారా చనిపోయిన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి అని తమ పార్టీ ద్వారా వారు డిమాండ్ చేశారు.కేసు వివరాలను అడిగి తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారి పోలీస్ కమిషనర్ కి ఫోన్ చేస్తే కనీసం స్పందించరా...? ఎవరికి కనుసైగల్లో పోలీసు వ్యవస్థ పని చేస్తుందో తెలుస్తుంది. ఇల్లందు టౌన్ ఎస్సై యూనిఫామ్ వేసుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాళ్లపై పడడం సిగ్గుచేటు. యావత్ పోలీస్ వ్యవస్థ తలదించుకోవాల్సిన నీచమైన చర్య కాదా...?ఎవరికి ఊడిగం చేస్తున్నారు.. ఎవరికి అధికారం శాశ్వతం కాదు.. ప్రజలు కష్టపడ్డ సొమ్ముతో జీతాలు వస్తున్నాయి అనే విషయాన్ని మర్చిపోవద్దు.. ఎవరెన్ని ఒత్తులు చేసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతాధికారులకు పట్టిన గతి మీకు పడుతుంది తస్మాత్ జాగ్రత్త.కాంగ్రెస్ పార్టీ నాయకుల అడుగులకు మడుగులు అంటుతున్న అధికారులు హుందాతనంతో వివరించే అధికారులను చూసి నేర్చుకోవాలని హితవు పలుకుతున్నాం అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తెలంగాణ ఉద్యమకారులు మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు లీగల్ సెల్ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ భూసేకరణ రగడ...

## ఫార్మా కంపెనీ వద్దు...

## రోటి బండ తాండలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుని ఆవిటి శేఖరు ను నిర్బంధించిన తండావాసులు...

## పరిస్థితి ఉద్రిక్తం. రంగంలోకి పోలీసులు.

## ఆందోళనను అదుపు చేసే యత్నం.

## వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులు పై పోలీసులు లాఠీ చార్జీలు





**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని దుద్యాల లగచర్ల పోలేపల్లి గ్రామాలలో ఫార్మా ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాన్ని సేకరించేందుకు ఆయా గ్రామాల రైతులతో సమావేశయం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ హాజరు కానుండటంతో రోడ్లపైకి ఆందోళన చేసేందుకు రైతులు వచ్చారు. దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవిటి శేఖర్ సమావేశానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుండి లగచర్ల వెళు ్తండగా రోటిబండ తాండలోని గిరిజన రైతులు ఆయనకు అడ్డుపడి ప్రశ్నించగా ఫార్మకు తమ భూములు ఇవ్వాలని డిమాండ్ చేయగా అగ్రహించిన రైతులు శేఖర్ పై దాడికి పాల్పడ్డారు. తాండలోని గ్రామ పంచాయతీ భవనంలో ఆయనను నిర్భందించారు. తమ భూములు తమకు కావాలని ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉద్రుతంగా మారడంతో రంగంలోకి దిగిన పోలీసులు రైతుల ఆందోళనను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. బొంరాస్ పేట్ ఎస్ ఐ అబ్దుల్ రహూఫ్ రెండు చేతులు జోడించి ఆందోళన విరమించాలని రైతులను వేడుకున్నారు.



# సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణలో సూర్యాపేట భేష్

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

పురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణలో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం వారి ఆదేశంల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శుక్రవారంరోజున ఖమ్మం జిల్లా మధిర ,వైరా,సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్,నేరేడు చర్ల, తిరుమల గిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి అభినందించారు ఈసందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనము చేశారు.. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్నిఅడిగితెలుసుకున్నారు. మరియు బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వెస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు,అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి - పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మరియు వాన పాములు ఉత్పత్తి అయ్యే విధాన్నాన్ని అధ్యయనం చేశారు మరియు ప్లాస్టిక్ వెస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రైండింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు.ప్లాస్టిక్ ముడిపదార్థాన్ని పైపుల తయారీకి అమ్మడం



జరుగుతున్నది అని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుంది అని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కమీషనర్ బి. శ్రీనివాసుతెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు,మధిర కమీషనర్ సంపత్,కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు,నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ.ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూరసతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గత అసెంబ్లీ ఎన్నికల్లో తరిమి ఇంటికి పంపించిన బుద్ధి రాలేదు

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రాజప్ప రెడ్డి పై గాదరి వ్యాకలు తగవు
- రామన్నపేట కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాదె శోభ రాణి

రామన్నపేట అక్షిత ప్రతినిధి

నల్లగొండలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే కిషోర్ కు లేదని తాను ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని రామన్నపేట కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాదె శోభ రాణి హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమంలో మంత్రి



పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కిషోర్ మాట్లాడే అసభ్యకరమైన భాషను మార్చుకోవాలని, మరోసారి ఇలాంటి భాషను మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలుగా చూస్తూ ఊరుకోబోమని తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేయకుండా ఇసుక మాఫియా, దొంగ నోట్ల వ్యవహారం వంటి అవినీతిని చేసిన నీవు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె డిమాండ్ చేశారు.

# డాక్టర్ చింతల రాకేశ భవానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం సిబ్బందిచే ఘనసన్మానం

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారంను పొందిన కవి,రచయిత,గాయకులు ,తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, రంగారెడ్డి జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది కళాశాలలో శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ డాక్టర్ చింతల రాకేశ్ భవాని సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో విశేషమైన కృషి చేస్తూ రాణిస్తున్నారని అధ్యాపకునిగా ఆయన చేసిన పలు సేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ డా.సురేశ్ మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ కేటాయించిన అన్ని బాధ్యతలను డా.రాకేశ్ సమర్థవంతంగా నిర్వహించారన్నారు. జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కడెం సోమన్న మాట్లాడుతూ డా.రాకేశ్ భవాని కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించారనీ తెలియజేస్తూ నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేశ్, ప్రెసిడెంట్ డా.మాధావిలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో



కళాశాలకు ఉత్తమ అధ్యాపక పురస్కారం రావడం కళాశాలకు గర్వకారణం అన్నారు .విద్యార్థులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా.రాకేశ్ భవానితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.తన తండ్రి కీ.శే. ప్రొఫెసర్ చింతల యాదయ్య గారి పేరిట ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలను ఇస్తానన్నారు. కళాశాల తనకు అనేక అవకాశాలను కల్పించిందని తప్పకుండా కళాశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు .

# దరిపల్లి కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో 25 న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల జెబి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (యుజి సి అటానమస్ కళాశాల) హైదరాబాద్ వారితో ఏఐసిటిఈ మార్గదర్శన్ లో భాగంగా డేర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెబిఐటి కళాశాల అకాడమిక్ డీన్ మరియు ఏఐసిటిఈ మార్గదర్శన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎండి సలావుద్దీన్ వారు మాట్లాడుతూ ఏఐసిటిఈ వారి మార్గదర్శన్ ప్రోగ్రాం లో భాగంగా డేర్ కళాశాలకి అవసరమైన నాక్ ఎన్ బీఏ అసెస్మెంట్ మరియు ఎన్ ఐ ఆర్ ఎఫ్ టైమ్స్ నౌ ర్యాంకింగ్ కొరకు కావలసిన టెక్నికల్ పర్యవేక్షణ కోసం జెబిఐటి కళాశాల వారితో అవగాహన ఒప్పందం కుదిరిందని తెలియజేసినారు. ఫ్యాకల్టీకి మంచి ఫ్యాకల్టీగా ఎదగడానికి కావలసిన క్రియేటివిటీ కమ్యూనికేషన్స్ స్కిల్స్, లర్నింగ్ అవుట్ కం కెరీర్ డెవలప్మెంట్ పేపర్ పబ్లికేషన్స్ ను అలవర్చుకోవాలని కళాశాలకి అవసరమైన మంచి ప్లేస్మెంట్ సదుపాయాలు హయ్యర్ స్టడీస్ ఆపర్చునిటీస్ ఎంటర్ప్రెన్షిప్ ను విద్యార్థిని విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతే కాకుండా స్లో లెర్నర్ మరియు అడ్వాన్స్డ్ లర్నర్ గురించి ఏ విధంగా ఫ్యాకల్టీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి అకడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్ ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్కె హమీదుల్ల ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్ రమేష్ ఎంబీఏ ఫ్యాకల్టీ రవి ప్రవీణ్ పుల్లయ్య సంజన నవీన్ కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్ మౌనిష లక్ష్మణ్ త్రివేణి మరియు తదితరులు పాల్గొన్నారు.



# వడ్లు పట్టే నిబంధన నెత్తివేసి రైతులకు ఆర్థిక భారం తగ్గించాలి

## దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట అక్షిత ప్రతినిధి

దాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పడితేనే నాణ్యమైన గ్రేడ్ గా పరిగణిస్తామనే నిబంధనతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వడ్లు పట్టే నిబంధన నెత్తివేయాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహుదూర్ కు వినతి పత్రం అందించి అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పట్టాలనే నిబంధనతో కూలీలు దొరక్క జెసిబి, ఫ్యాన్ కిరాయితో అదనపు ఆర్థిక భారం మోయాల్సి వస్తుందన్నారు. ఇతర జిల్లాల్లో లేని నిబంధన యాదాద్రి భువనగిరి జిల్లాలోని పెట్టడం సరికాదని అన్నారు. వడ్లు పట్టాలనే నిబంధన



పెట్టడంతో తక్కువ ధరకు ఇప్పటికే రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి లారీల కొరతను నివారించాలని ప్రతి బస్తాకు 750గ్రా. బస్తా తూకం జోకాలని నిబంధనలను తుంగలో తొక్కి ఒకటి నుండి రెండు కేజీల వరకు అదనంగా జోకడం మూలంగా ప్రతి క్వింటాల్ కు మూడు కేజీల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఇది రైతులను దోపిడీ చేయడమేనని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం దీనిపై దృష్టి కేంద్రీకరించి చర్య తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నబోయిన విజయభాస్కర్, మండల నాయకులు బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, అంబటి సురేందర్ రెడ్డి, నాగటి ఉపేందర్ ,దోమలపల్లి నరసింహ,ఏళ్ల అనుగ్రహ రెడ్డి, వల్లమళ్ల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా...!

## గాయత్రి ఫంక్షన్ హాల్ లో 93మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ...!!

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!



జనగామ, అక్షిత ప్రతినిధి:

గత బిఆర్ఎస్ హయంలో పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని, ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హల్ లో శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుకశివరాజ్ యాదవులు... లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జనగామ టౌన్, జనగామ మండలంకు సంబందించిన 93మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా 116 చొప్పున రూ.9,310,788 విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ...కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే... వినూత్న మైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు.. పేదల సంక్షేమం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని పాఠశాలలను సమర్ధంగా నిర్వహించాలి ...

## మండల విద్యాధికారి ఛత్రు నాయక్

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.

కట్టకొమ్ము తండ ప్రాథమిక పాఠశాలకు మంజూరు అయిన సురక్షిత త్రాగు నీటిని విద్యార్థులకు అందించుటకు మంజూరు చేయబడిన వాటర్ ప్యూరి ఫైయర్ మరియు శానిటేషన్ సౌకర్యాలను ప్రారంభిస్తూ సమాజం లోని అందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి పాఠశాలల అభివృద్ధికి పాటు పడాలని గౌరవ మండల విద్యాధికారి పి.చత్రునాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాణోతు వెంకన్న, ప్రధానోపాధ్యాయులు కె శివయ్య, అంగన్ వాడి టీచర్ పద్మ, రాజమ్మ, ఉపేందర్, నరేష్ , శిరీష తదితరులు ఈ పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలి...!

## జిల్లా రిజ్వాన్ భాషా షేక్

జనగామ,అక్షిత ప్రతినిధి:

విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ నర్మెట్ట మండలంలో పర్యటించి కేజీబీవీ తరగతి గదులను, మోడల్ హై స్కూల్ భోజనశాల ను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేజీబీవీ



విద్యార్థులకు కావలసిన అదనపు గదులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణలు చేపట్టాలని చర్యలు తీసుకోవాలన్నారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ 100% ఫలితాలు సాధించాలని, విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకొని ఇష్టతతో చదవాలని 10 / 10 సాధించాలని జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు



సూచించారు.కావలసిన అదనపు వసతుల కొరకు ప్రతిపాదనలు అందించాలన్నారు.మోడల్ స్కూల్లో వంటగదిని సందర్శించి ఆహార వస్తువులను పరిశీలించారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులను రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ క్రింద అందించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రాము, మండల విద్యాశాఖ అధికారి అయిలయ్య, నర్మెట్ట తాసిల్దార్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ వెంకటస్వామి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం రోజున టీ,ఎస్, పీ, ఈ,ఎస్,యు,రాష్ట్ర భాద్యులు డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా యూనివర్సిటీ ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కాలేజీ ని సందర్శించి ప్రచారం చేశారు. ఉపాధ్యాయ , అధ్యాపక , ఆచార్యులందరు ఓటరు గా నమోదు చేసుకొని అందరుకూడ పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా పోరాడుతున్న తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వెంకటస్వామిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి అఫ్జల్ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తిరునహరి శేషు డాక్టర్ జూల సత్య డాక్టర్ చింతం ప్రవీణ్ డాక్టర్ వావిళ్ళ కుమార్ డాక్టర్ ఏ రవీందర్ డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ పాల్గొన్నారు.

# న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శినీ మర్యాదపూర్వకంగా కలిసిన అదికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్షమాదేశ్ పాండేను శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఆన్నమనేని అనిల్ చందర్ రావులు కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ త్వరలో అన్ని విభాగాల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తానని తదనంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి మహిళలు, బాలల చట్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శిని కలిసిన వారిలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ పి హైమావతి,లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ మండలం అప్పల్ రావుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ ఊడుగుల అశోక్, బాధిత కుటుంబ సభ్యులైన ఎలికట్టె అశ్విని శ్రీనివాస్, నలిమెల వనమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు.అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలికట్టె.శ్రీకాంత్, యాసం .హరికృష్ణ, నాయకులుయాకూబ్, బీరం.రమేష్, కదిరె. సురేష్, క్రాంతి, ఆడేపు.శ్రీనివాస్, వడ్డె.యాకాంబ్ర,యాకయ్య, కుమార్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్ స్టాల్స్ లను సందర్శించి తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు.జిల్లాలోని జాఫర్ బావి ఖమ్మం ఖిల్లా లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి వైరా లేక్ పాలేరు రిజర్వాయర్, బోటింగ్ నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్ కూసుమంచి శివాలయం కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు.వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు సేంద్రీయ వ్యవసాయం హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్ ఆయిల్ పామ్ మొక్కల పెంపకం రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్ సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ డిఆర్డీవో సన్యాసయ్య డిఇఓ సోమశేఖర శర్మ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్దూర్ యూనియన్ గెలుపు కొరకు ప్రచారం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో డిసెంబర్ 4,5 తేదిలలో జరిగే ట్రేడ్ యూనియన్ ఎలక్షన్స్ లో భాగంగా ప్రచార కార్యక్రమం లో ఎస్ సి ఆర్ ఎం యు జోనల్ కార్యదర్శి శంకర్ రావు పాల్గొని మాట్లాడుతూ రాబోయే రైల్వే ట్రేడ్ యూనియన్ ఎలక్షన్లలో మజ్దూర్ యూనియన్ యొక్క గెలుపు ముఖ్యమని రైల్వే కార్మికులకు మజ్దూర్ యూనియన్



గూర్చి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజనల్ సెక్రెటరీ ఎన్ వి ఎస్ ప్రసాద్, చైర్మన్ మంజునాథ్ , అసిస్టెంట్ సెక్రటరీ కోటేశ్వరరావు , చిట్యాల బ్రాంచ్ కార్యదర్శి వెంకటేష్ , చైర్మన్ ఐలేని బిఈసి సభ్యులు బిక్షపతి, సత్యనారాయణ ,హరికృష్ణ పాల్గొన్నారు,

# బచ్చన్నపేటలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

## జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం బచ్చన్న పేట మండలకేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం మండలంకు సంబందించిన 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని స్పష్టం చేశారు..తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్ లో ఉచిత వైద్యం కొనసాగుతుందన్నారు. పార్టీలకతీతంగా దవాఖానలో వైద్య సేవలు కొనసాగుతాయనని పేర్కొన్నారు. అధికారులు ఫోటో కాల్ పాటించాలనిఎమ్మెల్యే మండిపడ్డారు. మంత్రి వస్తుందనిఅధికారులు చెప్పడంతో... కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు... వెలుతిరిగిపోవాలని చెప్పడంతో మహిళలంతా ఇంటిదారి పట్టారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు తహసిల్దార్ ను ఎందుకు పంపిస్తున్నారని కోరగా... ఎమ్మెల్యే రావడం లేదు...మంత్రి వస్తున్నారు. అనే సాకుతో సమాధానం ఇచ్చారు.ఎమ్మెల్యే వచ్చి తహసీల్దారులు నిలదీయగా అలా మేము చెప్పలేదు సార్...చెక్కులను పంపిణీ చేద్దామని అనడంతో...లబ్ధిదారులంతా ఒకేసారి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

